స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 73 | శనివారం, 1 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 73 | SATURDAY, AUGUST 1, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


ఆయిల్‌పామ్ విస్తరణలో

## అలసత్వం సహించం

- డీఏపీ కొరత లేకుండా కేంద్రం చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతికి సంతాపం

2 లో..




‘అయోధ్య’ చోరీపై విపక్షం

## వ్యంగ్య నాటకం!

- కాషాయ వస్త్రాల్లో పప్పుయాదవ్
- హుండీలో రాహుల్ కానుకలు
- వాటిని జేబులో వేసుకున్న యాదవ్
- పార్లమెంటు వద్ద నిరసన ప్రదర్శన

న్యూఢిల్లీ: అయోధ్య రామమందిరంలో జరిగిన విరాళాల చోరీ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీనిపై పార్లమెంటులో ప్రతిపక్షాలు చర్చకు పట్టుబడుతున్నాయి. కానీ, ప్రభుత్వం స్పందించడం లేదు. ఈ నేపథ్యంలో విరాళాల చోరీ వ్యవహారంపై ఇండిపెండెంట్ ఎంపీ రాజేశ్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్ వ్యంగ్య నాటకం(స్కిట్) పేరుతో వినూత్న నిరసన తెలిపారు. దీనిలో కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష నాయకులు కూడా పాత్రధారులయ్యారు. కాషాయ వస్త్రాలు ధరించి వచ్చిన పప్పు యాదవ్ పార్లమెంటు ఆవరణలోని మకర ద్వారం ముందు కూర్చుని విరాళాలు సేకరిస్తారు. ఆయన తన ముందు ఓ హుండీని పెట్టుకుంటారు. ఈ సమయంలో అక్కడకు వచ్చిన కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా పలువురు ఎంపీలు భక్తుల మాదిరిగా విరాళాలు సమర్పిస్తారు. అయితే.. హుండీలో వేయాల్సిన విరాళాలను పప్పు యాదవ్ తన జేబులో వేసుకుని ఉడాయించే ప్రయత్నం చేస్తారు. దీనిని గమనించి.. భక్తుల మాదిరిగా వ్యవహరించిన ఎంపీలు ఆయనను వెంబడించి పట్టుకుని దేహశుద్ధి చేస్తున్నట్టు నటిస్తారు. దీంతో స్కిట్ పూర్తవుతుంది. ఈ నాటకంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సమాజ్‌వాదీ ఎంపీలు అవదేశ్ ప్రసాద్, ధర్మేంద్ర యాదవ్, జేఎంఎం ఎంపీ మహువా మాజీ తదితరులు భక్తులుగా నటించారు. వెనుక భాగంలో పతిపక్ష ఎంపీలు.. ‘అమిత్ షా సభలో ఎందుకుకనిపించడం లేదు?’ అని రాసి ఉన్న బ్యానర్‌ను ప్రదర్శించారు. కాగా, పార్లమెంటు ఆవరణలో ఇలాంటి నిరసనలను నిషేధిస్తూ.. ఇటీవల ఉత్తర్వులు వెలువడిన నేపథ్యంలో తాజా ఘటనను లోక్‌సభ సెక్రటేరియట్ సీరియస్‌గా తీసుకుంది.

పెట్టుబడులకు సురక్షిత

# గమ్యస్థానం తెలంగాణ

- గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ 700 ఎకరాల్లోనే.. ఫ్యూచర్ సిటీని 30వేల ఎకరాల్లో నిర్మిస్తున్నాం
- గత పాలకులు తీసుకొచ్చిన కొన్ని మంచి విధానాలను కొనసాగిస్తూనే కొత్త విధానాలను అమలు చేస్తున్నాం
- దేశ జీడీపీలో రాష్ట్ర వాట పది శాతానికి చేర్చడమే లక్ష్యం
- మాకు పోటీ పక్క రాష్ట్రాలతో కాదు.. విశ్వ నగరాలతో
- సిఐఐ ప్రతినిధుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జులై 31 (వార్తా వేదిక సూర్య):

వివిధ రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ సురక్షిత స్థానమని, తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టాలని భారత పరిశ్రమల సమాఖ్య ఉత్తర భారత ప్రతినిధులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం పెట్టుబడులకు రక్షణగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. సీఐఐ ఉత్తర భారత ప్రతినిధులు ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి గారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం తీసుకొచ్చిన పారిశ్రామిక విధానాలతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని, మంచి ప్రతిపాదనలతో వచ్చిన వారికి ప్రోత్సాహకాలు ఇస్తున్నామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్ 500 కంపెనీల పెట్టుబడులు పెట్టాలనేది తమ ఆకాంక్ష అని తెలిపారు. గత డిసెంబర్‌లో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో 175 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారని వివరించారు. తెలంగాణ రైజింగ్ – 2047 పాలసీని గ్లోబల్ సమ్మిట్‌లో ప్రకటించిన విషయాన్ని తెలియజేస్తూ, ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉందని, అది 10 శాతంగా ఉండాలన్నదే తన లక్ష్యమని వెల్లడించారు. “తెలంగాణ సంస్కృతి తమకు పెద్ద ఆస్తి అని, హైదరాబాద్‌లో అన్ని రాష్ట్రాల ప్రజలున్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టిన దానికి రెట్టింపు ఆదాయం వస్తుంది. పారిశ్రామికవేత్తలు తమకు ఏం కావాలో చెబితే ఆ వసతులు కల్పిస్తాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి నిత్యం అందుబాటులో ఉంటారు. పరిశ్రమల శాఖ మంత్రి ప్రతి రెండు నెలలకోసారి, తాను ప్రతి మూడు నెలలకు ఒకసారి అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తాం. తెలంగాణను మీ సొంత ప్రాంతంగా భావించండి” అని సీఐఐ ప్రతినిధులకు సూచించారు. దేశంలోని మెట్రో నగరాలు ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగుళూరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ఆ మహా నగరాల పరిస్థితులు రావొద్దన్న ఉద్దేశంతో తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా మూడు ప్రాంతాలుగా విభజించామని తెలిపారు. 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగు రోడ్డు లో పల క్యూర్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టర్‌గా గుర్తించామని చెప్పారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు మిగతా 2లో..



## ఎస్ఐఆర్ గడువు మరోసారి పెంపు

- ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు ఆగస్టు 10వరకు అవకాశం
- రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తి
- 3.38 కోట్లకు పైగా ఓటర్లు.. ఇంకా సుమారు 60లక్షల మందికి ఫారాలు సమర్పించలేదు

హైదరాబాద్, జులై 31 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) గడువు తేదీని ఎన్నికల సంఘం(ఈసీ) మరోసారి పొడిగించింది. ఆగస్టు3వ తేదీతో పూర్తి కావాల్సిన ఎన్యూమరేషన్ ప్రక్రియను ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగిస్తూ మిగతా 2లో..

## టామ్‌కామ్‌తో విదేశీ ఉపాధికి భరోసా

- పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకూ ఆ సంస్థదే బాధ్యత
- అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లలో ఈవీ, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు
- నైపుణ్యాభివృద్ధిశక్తి కార్యక్రమాలపై సీఎం సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ఆదేశం
- టామ్‌కామ్‌ను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచన
- ‘శక్తి’ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, జులై 31 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ టామ్‌కామ్‌ను మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పాస్‌పోర్టు నుంచి విదేశీ కంపెనీల్లో ఉద్యోగాల వరకు టామ్‌కామ్ బాధ్యత తీసుకోవాలని సీఎం సూచించారు. ఎంసీఆర్‌హెచ్ఆర్డీ బోధి పెవెలియన్‌లో స్కిల్స్, క్యాపిటల్, నాలెడ్జ్ ట్రెయినింగ్ ఇనీషియేటివ్ శాఖ(శక్తి) కార్యక్రమాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించాలి : ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీలు, ఐటీఐలు, ఏటీసీలు, మిగతా 2లో..



పీఎం కిసాన్ పథకం మరో

## ఐదేళ్లు పొడిగింపు

### రూ.4.51లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం

- ‘పీఎం కిసాన్ సమ్మాన్ నిధి’కి రూ.3.15 లక్షల కోట్లు కేటాయింపు
- ఖేలో ఇండియా, జాతీయ క్రీడా ఫెడరేషన్ పథకానికి రూ.36,441 కోట్లు
- ఇంధన రంగాన్ని ప్రోత్సహించేందుకు సూర్య సరోవర్ యోజన
- దేశ సమగ్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఉద్దేశం
- పలు కీలక ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ ఆమోదం



న్యూఢిల్లీ: దేశ సమగ్ర అభివృద్ధి, సంక్షేమానికి ఉద్దేశించిన పలు కీలక ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన దాదాపు రూ.4.51 లక్షల కోట్ల భారీ వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు కేంద్ర మంత్రిమండలి పచ్చజెండా ఊపింది. దేశంలోని రైతులకు నిరంతర ఆర్థిక భరోసా కల్పించే పీఎం-కిసాన్ పథకాన్ని 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు మరో ఐదేళ్ల పాటు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం మిగతా 2లో..



## ఏసీబీ కోర్టులో కేటీఆర్

- ఫార్ములా-ఈ–కార్ రేస్ కేసు విచారణకు హాజరు
- రూ.లక్ష చొప్పున వ్యక్తిగత పూచీకత్తు సమర్పించిన కేటీఆర్, అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్.రెడ్డి
- తదుపరి విచారణ ఆగస్టు 25కు వాయిదా

హైదరాబాద్, జులై 31 (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర ప్రభుత్వం నమోదు చేసిన ఫార్ములా-ఈ (ఫార్ములా–ఈ) కేసు విచారణలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్) శుక్రవారం నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయన రూ.1 లక్ష వ్యక్తిగత పూచీకత్తు సమర్పించగా, కేసు తదుపరి విచారణను ఆగస్టు 25కు వాయిదా వేస్తూ ఆ రోజు మరో రెండు రూ.1 లక్షల పూచీకత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. విచారణ అనంతరం కేటీఆర్ న్యాయ బృందం మీడియాతో మాట్లాడుతూ, ఈరోజు కోర్టులో కేసుకు సంబంధించిన ఛార్జ్‌షీట్‌తో పాటు ఇతర పత్రాలను మాత్రమే మిగతా 2లో..

అశ్రునయనాల మధ్య

## పెద్ది అంత్యక్రియలు

2 లో..



- స్వగ్రామం నల్లబెల్లిలో అధికారిక లాంఛనాలతో అంతిమ సంస్కారాలు
- పెద్దిని కడసారి చూసేందుకు భారీగా తరలివచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తలు





వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 73
శనివారం 1 ఆగస్టు, 2026

# టామ్‌కామ్‌తో విదేశీ ఉపాధికి భరోసా

(మొదటి పేజీ తరువాయి)

పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు పెద్ద కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. ఓ వైపు చదువుకుంటూనే, మరో వైపు ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా వారికి స్టైఫండ్ లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో చేయబోయే ఉద్యోగానికి సంబంధించిన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. దేశీయంగానూ, విదేశాల్లోనూ నర్సుల సేవలకు భారీ డిమాండ్ ఉందని ముఖ్యమంత్రి గారు వివరించారు. పలు అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడంతో ఇంటికో నర్సు డిమాండ్ ఉందన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నర్సింగ్ కళాశాలలకు అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అవసరమైనటువంటి రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. జర్మన్, జపనీస్, కొరియన్, చైనీస్, రష్యన్ తదితర భాషలు నేర్చుకునేందుకు వీలుగా స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలన్నారు. ఫారిన్ లాంగ్వేజెస్ నేర్పేందుకు స్థానికంగా ఆ భాషలో పట్టున్న వారితో పాటు ఆయా దేశాలకు చెందిన శిక్షకులను రప్పించాలని ఆయన సూచించారు. ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇచ్చినట్లుగానే బ్లూ కాలర్ జాబ్‌లకు శిక్షణ పొందే వారందరికీ స్కాలర్‌షిప్‌లు ఇచ్చే అంశంపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఏటీసీల్లో(అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ల)లో ఈవీ సర్వీసులకు సంబంధించిన కోర్సులు, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెట్టాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈవీల వాడకం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో వాటి సర్వీసింగ్ చేయగలిగిన వారు అవసరమన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం భారీగా పెరుగుతున్నందున డ్రోన్ టెక్నాలజీ కోర్సు ఉండాలని ఆయన సూచించారు.

# పీఎం కిసాన్ పథకం ఐదేళ్లు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

రూ.3,15,614 కోట్ల నిధులను కేటాయించినట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైన ఈ కేంద్ర ప్రాయోజిత పథకం కింద అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.6000 ఆర్థిక సహాయం అందుతోంది. ఈ నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో ప్రతి నాలుగు నెలలకొకసారి రూ.2000 చొప్పున మొత్తం జమ చేస్తున్నారు. పీఎం కిసాన్ పథకం ద్వారా ఇప్పటివరకు 23 విడతల్లో మొత్తం 4.47 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సాయాన్ని అందించింది. ఈ పథకం అమలుపై నీతి ఆయోగ్ జరిపిన అధ్యయనంలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. దాదాపు 92 శాతం మంది లబ్ధిదారులు ఈ నగదును నేరుగా వ్యవసాయ పెట్టుబడుల కోసమే వినియోగిస్తున్నారని, తద్వారా 85 శాతం మంది రైతుల వ్యవసాయ ఆదాయం మెరుగుపడటమే కాకుండా అప్పుల కోసం ఇతరులపై ఆధారపడటం కూడా తగ్గిందని నివేదిక స్పష్టం చేసింది. పునరుత్పాదక ఇంధన రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు రూ.5,070 కోట్లతో ప్రధాన మంత్రి సూర్య సరోవర్ యోజనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జలాశయాలు, పారిశ్రామిక చెరువులపై సోలార్ ప్లాంట్ల నిర్మాణమే లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందించారు. ప్రస్తుతం ఉన్న 700 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ సామర్థ్యాన్ని 5,000 మెగావాట్లకు పెంచనున్నారు. 10,000 మెగావాట్ల సామర్థ్యంతో ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌లను అందుబాటులోకి తీసుకురానున్నారు. 2026-27 నుంచి 2030-31 వరకు ప్రాజెక్టులను అమలులోకి తీసుకురానుండగా, 2032-33 వరకు కేంద్రం ఆర్థిక సహకారం అందించనుంది. ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల అధ్యయనానికి ఒక్కో ప్రాజెక్టుకు 50 లక్షల వరకు, అలాగే నిర్మాణ దశలో ప్రతి మెగావాట్‌కు కోటి చొప్పున కేంద్రం ఆర్థిక సహాయం చేయనుంది. ఈ పథకం ద్వారా ఏటా సుమారు కోటి టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గనున్నాయి. దాదాపు 16,000 నుంచి 17,000 మందికి ప్రత్యక్ష ఉపాధి లభించడమే కాకుండా దేశీయ సోలార్, బ్యాటరీ తయారీ రంగానికి భారీ ఊతం లభించనుంది. సముద్ర వనరుల పరిశోధన, వినియోగం దిశగా చేపడుతున్న రూ.84,084 కోట్ల విలువైన సముద్ర మంథన్ ప్రాజెక్టును కేంద్ర కేబినెట్ ఆమోదించింది. క్రీడారంగాన్ని ప్రోత్సహించడానికి ఖేలో ఇండియా, జాతీయ క్రీడా ఫెడరేషన్ పథకానికి రూ.36, 441 కోట్లు మంజూరు చేశారు. రవాణా మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు ట్విన్ ట్యూబ్ సొరంగాల నిర్మాణాలకు గాను రూ.9,779 కోట్లు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. కాగా, పీఎం కిసాన్ పథకం పొడిగింపు వల్ల వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టే రైతులకు మేలు జరుగుతుందని ప్రభుత్వం అభిప్రాయపడింది. అలాగే, ఉత్పాదకత మెరుగుపడుతుందని, వ్యవసాయ సంబంధిత నష్టాలను తగ్గించడంలో, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఇది సహాయపడుతుందని తెలిపింది. ఈ పథకం ద్వారా, అర్హులైన రైతు కుటుంబాలకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానం ద్వారా సకాలంలో నిధులు అందుతాయని పేర్కొంది.

# ఆయిల్‌పామ్ విస్తరణలో అలసత్వం సహించం

- డీఏపీ కొరత లేకుండా కేంద్రం చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతికి సంతాపం



**హైదరాబాద్, జులై 31 (వార్తా వేదిక సూర్య):**

రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. సచివాలయంలో ఆయిల్‌పామ్ కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షలో ఈ ఏడాది 85 వేల ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటివరకు కేవలం 17,090 ఎకరాల్లో మాత్రమే సాగు నమోదవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు నోటీసులు ఇచ్చినా పనితీరు మెరుగుపడని కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే జిల్లాల కేటాయింపులను రద్దు చేసి మెరుగైన పనితీరు కనబరిచే సంస్థలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థ ఆయిల్‌ఫెడ్‌కు కూడా ఎలాంటి మినహాయింపు ఉండదని హెచ్చరించారు. రైతులు ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి చూపుతున్నప్పటికీ కంపెనీలు అదే స్థాయిలో స్పందించడం లేదని మంత్రి అన్నారు. మొక్కల కొరత తలెత్తకుండా అవసరమైతే ఇతర కంపెనీల నుంచి కొనుగోలు చేసి రైతులకు వెంటనే అందించాలని, గ్రామస్థాయిలో ఫీల్డ్ సిబ్బంది అందుబాటులో ఉండి సాగు పద్ధతులు, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, పంట సంరక్షణపై రైతులకు నిరంతరం సాంకేతిక సహాయం అందించాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్లను నిర్ణీత గడువులో పూర్తి చేసి రైతులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని కంపెనీలకు ఆదేశించారు. ఇదే సందర్భంగా ఖరీఫ్ సీజన్‌లో రైతులకు డీఏపీ ఎరువుల కొరత తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డాకు మంత్రి తుమ్మల లేఖ రాశారు. రాష్ట్రంలో వరి నాట్లు వేగంగా సాగుతున్న నేపథ్యంలో ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు చెరో 0.50 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీని అదనంగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ నుంచి జూలై వరకు 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ప్రణాళిక ఉండగా ఇప్పటివరకు 1.55 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయ్యాయని, ప్రస్తుతం నిల్వలు పరిమితంగా ఉన్నాయని లేఖలో వివరించారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా కేంద్రం సహకరించాలని కోరారు. మరోవైపు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన మరణం బాధాకరమని పేర్కొన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారి కుటుంబానికి ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

# అమెరికాలో తెలంగాణ పర్యాటకానికి అంతర్జాతీయ ప్రచారం

- వైన్ టూరిజం అభివృద్ధిపై అధ్యయనం
- మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, జులై 31 (వార్తా వేదిక సూర్య):**

తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంతో పాటు ప్రవాస భారతీయులతో సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా అమెరికా పర్యటన చేపట్టిన పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అమెరికాలోని బాల్టిమోర్‌లో ఆగస్టు 1న అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఏటీఏ) సదస్సులో భాగంగా నిర్వహించే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పెట్టుబడి అవకాశాలు, తెలంగాణ పర్యాటక రంగాన్ని ప్రపంచ స్థాయిలో తీర్చిదిద్దేందుకు చేపట్టిన కార్యక్రమాలను ప్రవాస భారతీయులకు వివరించనున్నారు. రాష్ట్ర సాంస్కృతిక, చారిత్రక వారసత్వాన్ని అంతర్జాతీయంగా మరింత ప్రాచుర్యం పొందేలా ప్రవాస భారతీయులు భాగస్వాములు కావాలని ఆయన కోరనున్నారు. అమెరికా పర్యటనలో భాగంగా వర్జీనియాలోని స్టోన్ టవర్ వైనరీతో పాటు ఇతర వైనరీలను మంత్రి సందర్శించి వైన్ తయారీ, ప్రాసెసింగ్, నిల్వ, మార్కెటింగ్ విధానాలను పరిశీలించారు. ద్రాక్ష తోటలను పర్యాటకంతో అనుసంధానిస్తూ సందర్శకులకు ప్రత్యేక అనుభూతులు కల్పిస్తున్న విధానాన్ని అధ్యయనం చేశారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ద్రాక్ష సాగు, వైనరీల ఆధారిత పర్యాటక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, తెలంగాణ పర్యాటక విధానం 2025–30లో భాగంగా వైన్ టూరిజాన్ని అభివృద్ధి చేసే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. దీని ద్వారా ద్రాక్ష రైతులకు ప్రోత్సాహం, ప్రైవేటు పెట్టుబడులు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. రాష్ట్రంలో తొలి వైన్‌యార్డ్ రిసార్ట్‌తో పాటు వైన్ తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించే సదుపాయాలను కూడా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



# ఆగస్టు చివరి వారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం

- పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలను స్మరించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, జులై 31 (వార్తా వేదిక సూర్య):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ టవర్స్ పథకం కింద తొలి విడత గృహ నిర్మాణ పనులను ఆగస్టు చివరి వారంలో ప్రారంభించనున్నట్లు రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార–పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ టెండర్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, అది పూర్తికాగానే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో లక్ష ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 500 చొప్పున మొత్తం 8 వేల ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. ఇప్పటికే మరో నాలుగు నియోజకవర్గాల్లో కూడా స్థలాల గుర్తింపు పూర్తైందని, దశలవారీగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని విస్తరిస్తామని వెల్లడించారు. ప్రభుత్వ భూముల్లో నిర్మించే ఇందిరమ్మ టవర్స్‌లో ప్రతి లబ్ధిదారుడికి 20 నుంచి 22 గజాల అవిభాజ్య భూ వాటాను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని మంత్రి తెలిపారు. భూమి విలువతో కలిపి ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు నివాస ధ్రువీకరణకు ఆధార్‌తో పాటు ఓటరు గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంకు పాస్‌బుక్ వంటి పత్రాలను సమర్పించవచ్చని, దరఖాస్తుల చివరి తేదీ ఆగస్టు 10నేనని స్పష్టం చేశారు. ఇంటి కోసం చెల్లించే రూ.10 వేల ఈఎండీపై ఎలాంటి అపోహలు అవసరం లేదని, ఇల్లు కేటాయించకపోతే మొత్తం సొమ్మును సంబంధిత బ్యాంకు ఖాతాకు తిరిగి జమ చేస్తామని తెలిపారు. ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ పథకాన్ని అమలు చేస్తోందని చెప్పారు. మరోవైపు, ఇటీవల కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భావోద్వేగంగా స్మరించుకున్నారు. 2016–18 మధ్య తెలంగాణ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా పని చేసిన సమయంలో ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, మూడు సంవత్సరాల పాటు ఎలాంటి జీతభత్యాలు, ప్రభుత్వ సౌకర్యాలు తీసుకోకుండా ప్రజాసేవ చేసిన నిస్వార్థ నాయకుడిగా అభివర్ణించారు. ఒకసారి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉండే పట్టుదల, రాజీపడని వ్యక్తిత్వం ఆయన సొంతమని పేర్కొన్నారు. సివిల్ సప్లైస్ శాఖలో పనిచేసే రోజుల్లోనే ఒకరోజు ఎమ్మెల్యేగా గెలిచి, భవిష్యత్తులో అదే శాఖకు మంత్రిని అవుతానని పెద్ది సుదర్శన్ రెడ్డి చెప్పేవారని, ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికై ఆ లక్ష్యంలో ఒక అడుగు ముందుకేసినా సివిల్ సప్లైస్ మంత్రిగా బాధ్యతలు చేపట్టాలన్న చిరకాల కోరిక తీరకుండానే కన్నుమూయడం బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. ఇటీవల కూడా తనతో ఆప్యాయంగా మాట్లాడిన మాటలు ఇప్పటికీ గుర్తున్నాయని, ఒక మంచి మనిషిని, నిస్వార్థ ప్రజాసేవకుడిని, ఆత్మీయ మిత్రుడిని కోల్పోవడం వ్యక్తిగతంగా తీరని లోటని పేర్కొంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# కార్మికుల హక్కుల రక్షణకే తెలంగాణ రక్షణ ట్రేడ్ యూనియన్

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- కొత్త కార్మిక చట్టాలపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని టీఆర్ఎస్ చీఫ్ కవిత డిమాండ్

**హైదరాబాద్, జులై 31 (వార్తా వేదిక సూర్య):**

కార్మికుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా తెలంగాణ రక్షణ ట్రేడ్ యూనియన్‌ను కార్మిక లోకానికి అంకితం చేస్తున్నామని తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. బంజారాహిల్స్‌లో తెలంగాణ రక్షణ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ లోగోను ఆవిష్కరించిన ఆమె, తమ పార్టీ కార్మికుల అనుకూల పార్టీ అని, అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు అనుకూల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రేడ్ యూనియన్లు, కార్మిక హక్కులు రాజ్యాంగబద్ధమైనవని, వా టి రక్షణ కోసం తమ పార్టీ కట్టుబడి పని చేస్తుందన్నారు. దేశంలో కార్మిక చట్టాలు, ట్రేడ్ యూనియన్ల హక్కులను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని కవిత ఆరో పించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాల వల్ల కార్మికులు తమ హక్కుల ను కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంటూ, వాటిని అమలు చేయబోమని పశ్చిమ బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాలు ప్రకటించినట్లే తెలంగాణ ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి వారిపై ఒత్తిడి, కేసులు పెడుతోందని విమర్శించారు. ప్రభుత్వమే కార్మికుల శ్రమను దోచుకుంటూ ప్రైవేట్ సంస్థలకు మార్గం చూపుతోందని ఆరోపించారు. కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు అన్యాయం జరగనివ్వబోమని కవిత స్పష్టం చేశారు.

# పెట్టుబడులకు సురక్షిత గమ్యస్థానం తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

వరకు ప్రాంతాన్ని ప్యూర్‌గా, ఆ ప్రాంతంలో మాన్యుఫ్యాక్చర్ రంగానికి ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. రీజినల్ రింగు రోడ్డు వెలుపల వ్యవసాయ రంగానికి, అగ్రి పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వివరించారు. ప్యూర్, రేర్ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములు ఇవ్వడంతో పాటు ఇతర వసతులు కల్పిస్తామని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం పోర్టు వరకు 12 లేన్ల రహదారి నిర్మించనున్నామని, విభాగాల వారీగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు కేంద్రం నుంచి అనుమతి తెలిపిందని, 7 బుల్లెట్ ట్రైన్లను కేంద్రం ప్రకటిస్తే 3 తెలంగాణకు వచ్చాయని గుర్తుచేశారు. శంషాబాద్ నుంచి చెన్నై, శంషాబాద్ నుంచి పూణె, శంషాబాద్ నుంచి బెంగళూరు బుల్లెట్ ట్రైన్లు రాబోతున్నాయన్నారు. పొరుగు రాష్ట్రాలతో పోటీ పడదల్చుకోలేదని, ప్రపంచంలోని ఇతర దేశాలతో పోటీ పడి చైనా ప్లస్ 1 కంట్రీగా తెలంగాణను నిలపడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు. 2037 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని తెలిపారు. "ఏఐ సునామీతో వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని, దాంతో తాము నైపుణ్యాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాం. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పాం. దానికి చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా గారిని, డైరెక్టర్లుగా కార్పొరేట్ కంపెనీల దిగ్గజాలు ఉన్నారు. దేశంలోనే తమది బెస్ట్ స్కిల్ యూనివర్సిటీ" అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఐటీఐలను ఏటీసీలుగా మార్చిన నేపథ్యంలో వాటిల్లో శిక్షణ పొందిన వారికి 100 శాతం ఉద్యోగాలు పొందారని తెలిపారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులనే బోధిస్తున్నామన్నారు. ఇక్కడి జీసీసీల్లో 200 కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని, అమెజాన్ డేటా సెంటర్ల పై రూ.లక్ష కోట్ల పెట్టుబడి పెడుతోందన్నారు. అదాని రూ.35 వేల కోట్లు డేటా సెంటర్‌పైన పెట్టుబడి పెడుతోందని ముఖ్యమంత్రి గారు వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు గారు, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య గారు, సీఐఐ నార్తరన్ రీజియన్ చైర్మన్ పునీత్ కౌరా గారు, డిప్యూటీ చైర్మన్ శ్రద్ధా సూరి మార్వా గారు, ప్రతినిధులు కృష్ణ బోధనపు గారు, గౌరవ్ మహేశ్వరి గారు, వనిత దాట్ల గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, వినోద్ కె బాప్న గారితో పాటు ఇతర తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ పారిశ్రామిక విధానాలకు ఆకర్షితులమయ్యాం : పునీత్ కౌరా"తెలంగాణ పారిశ్రామిక విధానాలు చాలా బాగున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు, ఇస్తున్న మద్దతుతో జీసీసీలు హైదరాబాద్‌కు వరుస కడుతున్నాయి. పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం ఇక్కడ ఉంది. మౌలిక వసతులు, ప్రభుత్వ సహాయ సహకారాలు మెరుగ్గా ఉండడంతోనే సమావేశానికి హైదరాబాద్‌ను ఎంచుకున్నాం. ఇక్కడ అధ్యయనం చేసేందుకు వచ్చాం."

# అశ్రునయనాల మధ్య పెద్ది అంత్యక్రియలు

**వరంగల్/నర్సంపేట, జులై 31 (వార్త వేదిక సూర్య):**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియ లు అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. ఆయన స్వగ్రామం నల్లబెల్లిలో అధికారిక లాంఛనాలతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. పెద్దిని కడసారి చూసేందుకు అభిమానులు, స్థానికులు భారీగా తరలివచ్చారు. దీంతో నల్లబెల్లి గ్రామం జనసంద్రంగా మారింది. బాధాతప్త హృదయాలతో ఆయనకు వీడ్కోలు పలికారు. అంతకు ముందు..వరంగల్ జిల్లా నల్లబెల్లిలోని నివాసానికి పెద్ది సుదర్శన్‌రెడ్డి పార్థీవదేహాన్ని తీసుకొచ్చారు. మంత్రి సీతక్క, బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు పెద్ది సుదర్శన్‌రెడ్డికి నివాళులు అర్పించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం అర్ధరాత్రి 12 గంటల 51 నిమిషాలకు తుది శ్వాస విడిచినట్లు యశోద ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. పెద్ది మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ నెల 26న ఉదయం హనుమకొండలో ఆ యనకు ఛాతీలో నొప్పి రావటంతో స్థానికంగా రోహిణి ఆసుప త్రికి తరలించారు. వైద్యులు కార్డియాక్ అరెస్ట్‌గా గుర్తించారు. గంట సేపు శ్రమించి తొమ్మిదిసార్లు సీపీఆర్ చేశాక కొంత ఫలి తం కనిపించడంతో మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. 5 రోజులు మృత్యు వుతో పోరాడిన పెద్ది సుదర్శన్ రెడ్డి శుక్రవారం కన్నుమూశా రు. సుదర్శన్ రెడ్డికి భార్య స్వప్న, పిల్లలు నిదర్శన్ రెడ్డి, ధర్మిష్ట ఉన్నారు.

# ఎస్ఐఆర్ గడువు మరోసారి పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

ఈసీ నిర్ణయం తీసుకుంది. ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ పూర్తయినప్పటికీ, ఓటర్లు వాటిని నింపి ఇవ్వాల్సి ఉంది. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తవ్వాల్సి ఉంది. జూన్ 25వ తేదీ నుంచి రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తయినట్లు ఈసీ తెలిపింది. హైదరాబాద్ నగరంలో 56.31 శాతం, రంగారెడ్డి జిల్లాలో 63.43 శాతం ఎన్యుమరేషన్ పూర్తయినట్లు గా ఎన్నికల సంఘం వెల్లడించింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 61.37శాతం ఎన్యుమరేషన్ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా 3.38కోట్లకు పైగా ఓటర్లు ఉండగా ఇంకా సుమారు 60 లక్షల మంది ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించలేదు. వారిలో సుమారు 30లక్షల మంది అన్‌కలెక్టెబుల్ కేటగిరీలో ఉన్నట్లు బీఎల్ఓలు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి నివేదించినట్లు తెలుస్తోంది.

# ఏసీబీ కోర్టులో కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

అందజేశారని, కేసు మెరిట్స్‌పై ఎలాంటి విచారణ జరగలేదని తెలిపింది. తదుపరి విచారణలో న్యాయపరంగా తమ వాదనలు వినిపిస్తామని పేర్కొంది. కేటీఆర్ ఉదయం తన నివాసం నుంచి నాంపల్లి కోర్టుకు చేరుకోగా, ఆయన వెంట పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, న్యాయవాదులు కోర్టు ప్రాంగణానికి చేరుకుని కేటీఆర్‌కు సంఘీభావం తెలిపారు. కోర్టు కార్యక్రమం ముగిసిన అనంతరం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొనేందుకు నర్సంపేటకు వెళ్లారు.



## రంగారెడ్డి




## క్యాన్సర్ కు రోబోటిక్ శస్త్ర చికిత్సలతో అద్భుత ఫలితాలు

### - యశోద హాస్పిటల్ సీనియర్ అంకాలజిస్ట్ డాక్టర్ రాజేష్ గౌడ్

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య  జూలై 31 :

రోబోటిక్ సర్జరీ సాంకేతిక క్యాన్సర్ చికిత్సలో అద్భుత ఫలితాలు అందిస్తున్నామని యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ అంకాలజిస్ట్ డాక్టర్ రాజేష్ గౌడ్ తెలిపారు. సంగారెడ్డిలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోబోటక్ విధానంలో అత్యంత మెరుగైన ఆపరేషన్లు నిర్వహించడంతోపాటు రోగులకు నొప్పి రక్తస్రావం కోలుకునే సమయం ఘననీయంగా తగ్గుతుందని వివరించారు. రోబోటిక్ విధానంలో 8 మిల్లీమీటర్ల చిన్న రంధ్రాల ద్వారా శస్త్ర చికిత్సలను నిర్వహించడం వల్ల శరీరంపై గాయాలు తక్కువ ఉంటాయని ఏఐ సాంకేతిక 3డివిజన్ ప్రత్యేక పరికరాలు సాయంతో క్లిష్టమైన క్యాన్సర్ చికిత్సలకు మెరుగైన వైద్యం అంది విజయవంతంచేయగలుగుతున్నామని చెప్పారు. మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ పురుషుల్లో పోస్టర్ క్యాన్సర్ కిడ్నీ కొలెస్ట్రాల్ ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్సలో రోబోటిక్స్ సర్జరీ సమర్థవంతంగా ఫలితాలు ఇస్తుందని ముఖ్యంగా నరాలను సంరక్షించడం మూత్రం నియంతన శరీర సామర్థ్యాన్ని కాపాడడంలో ఈ విధానం చాలా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఫైర్ ప్లే ఫ్లోరోసిన్స్ ఇమేజింగ్ సెంటినల్ లింప్ నోట్ మ్యాపింగ్ వంటి అదునిక సాంకేతికలతో క్యాన్సర్ కణాలను మరింత ఖచ్చితంగా గుర్తించే అవకాశం ఉందని తెలిపారు.

## ఆగస్టు 2, 5, 9 తేదీల్లో ఘటాల ఊరేగింపులు, పాలరాంబండి మహోత్సవం

సికింద్రాబాద్, జూలై 31(వార్త వేదిక సూర్య)




అంబర్‌నగర్ తోప్స్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి అమ్మవారి ఘటాల ఊరేగింపులు, పాలరాంబండి మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పద్మశాలి సంఘం, బౌద్ధనగర్ పద్మశాలి సంఘం సభ్యులు, పద్మశాలి బంధువులు, భక్తులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఆగస్టు 2 (ఆదివారం) ఉదయం 11 గంటలకు తొలి విడత ఘటాల ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు తమ ఇళ్లలోకి ఘటాలను ఆహ్వానించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని సూచించారు. అనంతరం ఆగస్టు 5 (బుధవారం) సాయంత్రం 6 గంటలకు రెండో విడత ఘటాల ఊరేగింపు, ఆగస్టు 9 (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు పాలరాంబండి ఊరేగింపు వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మూడు కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని, అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని అంబర్‌నగర్ తోప్స్ కమిటీ ఆకాంక్షించింది.

## గురు పౌర్ణమి వేడుకల్లో రమణ గురుస్వామికి ఘన సన్మానం

### అరుణ్ గురు స్వామి ఆశీస్సులతో భక్తుల సమక్షంలో ఆధ్యాత్మిక వేడుకలు

### స్వామి ఆశీర్వాదం పొందిన శిష్య బృందాలు

బాలానగర్, జూలై 31:(వార్త వేదిక సూర్య) :



గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆధ్యాత్మిక భక్తి, గురుభక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా అత్యంత వైభవంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి వారి ఆశీస్సులతో రమణ గురు స్వామి వారి స్వగృహంలో, అనంతరం నారాయణ గురు స్వామి వారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో గురు పూజా కార్యక్రమాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో శిష్యులు, భక్తులు పాల్గొని గురువుల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ పార్క్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగాయి. బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన శిష్య బృందంతో పాటు బీరంగూడ శిష్య బృందం కూడా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. గురువుల పట్ల తమకున్న అపారమైన భక్తిని చాటుతూ రమణ గురు స్వామిని ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. అనంతరం రమణ గురు స్వామి శిష్యులను ఆశీర్వదిస్తూ, గురువు అనుగ్రహం జీవితానికి మార్గదర్శకమని, గురువు చూపిన సన్మార్గంలో నడిచిన వారికే నిజమైన ఆధ్యాత్మిక పరిపూర్ణత లభిస్తుందని పేర్కొన్నారు. గురు సేవ, భక్తి, వినయం, క్రమశిక్షణ ప్రతి శిష్యుడు జీవితంలో అలవరచుకోవాలని సూచించారు.

శిష్యులు మాట్లాడుతూ, గురు పౌర్ణమి రోజున గురువులను స్మరించడం భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన సంప్రదాయమని, గురువు ఆశీస్సులతోనే జీవితంలో విజయాలు, శాంతి, ఆధ్యాత్మిక వికాసం సాధ్యమవుతాయని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా గురు పౌర్ణమి వేడుకలను నిర్వహిస్తూ గురుభక్తిని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియా శిష్య బృందం, బీరంగూడ శిష్య బృందం, భక్తులు, శిష్యులు, ఆధ్యాత్మిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువులకు వందనాలు సమర్పించి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం మొత్తం భక్తి, ఆధ్యాత్మికత, గురు మహిమను చాటిచెప్పేలా ఎంతో వైభవంగా జరిగింది.

# అంగన్వాడీ చిన్నారుల సంక్షేమానికి దాతల చేయూత






### అవసరమైన సామగ్రి అందజేత

రాజేంద్రనగర్, జులై 31 (వార్త వేదిక సూర్య ) :

సమాజంలోని చిన్నారుల సంక్షేమం కోసం ముందుకు వచ్చే దాతలు నిజమైన సేవాభావానికి నిదర్శనమని బాబుల్ రెడ్డి నగర్ 3వ అంగన్వాడీ కేంద్రం టీచర్ మాధవి పేర్కొన్నారు. కేంద్రంలో చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చేసిన విజ్ఞప్తికి స్పందించిన పలువురు దాతలు అవసరమైన సామగ్రిని అందజేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. అంగ న్వాడీ కేంద్రంలో వంట కార్యక్రమాలు, చిన్నారులకు పోషకాహారం తయారీ సక్రమంగా నిర్వహించేందుకు పాలాది కుమార్ 2 లీటర్ల రైస్ కుక్కర్, 10 లీటర్ల ప్రెజర్ కుక్కర్, చిన్నారులు స్వచ్ఛమైన తాగునీరు సేవిం చేందుకు నీటి డబ్బాను అందజేశారు. ఈ సామగ్రి ద్వారా కేంద్రంలోని రోజువారీ కార్యకలాపాలు మరింత సౌకర్యవంతంగా సాగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా కాటేదాన్--శివరాంపల్లి వాసవి క్లబ్ 102/ఎ ఆధ్వర్యంలో రెండు బర్నర్ల స్టీల్ గ్యాస్ స్టవ్, ఒక సీలింగ్ ఫ్యాన్, చిన్నారులు శారీరక, మానసిక వికాసం కోసం ఆడుకునే బంతులను అందజేశారు. పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో వాసవి క్లబ్ అందించిన సహాయం ప్రశంసనీయమని పేర్కొన్నారు. కేంద్ర భవనాన్ని పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చి దిద్దేందుకు పి. మల్లేష్ 10 లీటర్ల ఏషియన్ వాల్ పెయింట్‌ను అందించారు. దీంతో కేంద్రం మరింత ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నారులకు అందుబాటులోకి రానుంది. అలాగే ఏరియా ఏఎన్ఎం ప్రేమ దేవి రెండు కుర్చీలను అందజేసి అంగన్వాడీ కేంద్రానికి తన వంతు సహాయాన్ని అందించారు. ఈ సహకారం కేంద్ర సిబ్బంది నిర్వహణకు ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం తరపున దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారుల భవిష్యత్తు కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయాన్ని అందిస్తే అంగన్వాడీ కేంద్రాలు మరింత అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత మందికి ఆదర్శంగా నిలవాలని, ఇతర దాతలు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు కూడా అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన సామగ్రి, విద్యా సామగ్రి, ఆట వస్తువులు, ఫర్నిచర్, తాగునీటి సదుపాయాలు వంటి అంశాల్లో సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాజం సహకారంతో చిన్నారులకు మెరుగైన విద్య, ఆరోగ్యం, పోషకాహారం అందించే లక్ష్యాన్ని మరింత సమర్థవంతంగా సాధించవచ్చని అంగన్వాడీ టీచర్ మాధవి ఆశాభావం వ్యక్తం చేశారు.

## చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాతృమూర్తి రుక్కమ్మ మృతిపై టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం

కూకట్‌పల్లి, జూలై 31 (వార్త వేదిక సూర్య) :



తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి గారి మాతృమూర్తి కీ.శే. పట్నం రుక్కమ్మ మరణవార్త తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రుక్కమ్మ చిత్రపటానికి నివాళు లర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కుటుంబానికి తల్లిని కోల్పోవడం ఎప్పటికీ పూడ్చలేని లోటని పేర్కొన్నారు. ఇలాంటి విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. రుక్కమ్మ ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎస్‌ఏటీ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శివసేన రెడ్డి కూడా పాల్గొని పట్నం మహేందర్ రెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రుక్కమ్మ మరణం పట్ల తమ సంతాపాన్ని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి కూడా కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. రుక్కమ్మ సేవా భావం, కుటుంబ విలువలను గుర్తు చేసుకుంటూ, ఆమె మృతి కుటుంబానికే కాకుండా ఆమెను ఆదర్శంగా భావించిన అందరికీ తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రుక్కమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, పట్నం మహేందర్ రెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భగవంతుడు వారికి ఈ విషాదాన్ని తట్టుకునే ఆత్మస్థైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమం విషాద వాతావరణంలో జరిగింది. పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై రుక్కమ్మకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అందరూ రెండు నిమిషాల మౌనం పాటించి, దివంగత రుక్కమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## వివేకవర్ధిని పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు

మొయినాబాద్ మున్సిపాలిటీ జూలై 31 ( వార్తా వేదిక సూర్య)

రంగారెడ్డి జిల్లా, మోయినాబాద్ మండలం, అజీజ్‌నగర్ గ్రామంలోని వివేకవర్ధిని పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష యాదిరెడ్డి మాట్లాడుతూ, “బోనాల పండుగ తెలంగాణ ప్రజల భక్తి భావం, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప పండుగ. మన పూర్వీకుల నుంచి వస్తున్న ఈ సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత. విద్యార్థులు చదువుతో పాటు మన పండుగలు, సంప్రదాయాలు, సంస్కృతిపై అవగాహన పెంపొందించుకోవాలి” అని అన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, బోనాలు ఎత్తుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ జానపద పాటలు, నృత్యాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొని బోనాల పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు

## రాజేంద్రనగర్ నూతన ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్‌కు బీజేపీ నాయకుల శుభాకాంక్షలు

రాజేంద్రనగర్, జులై 31 ( వార్త వేదిక సూర్య ) :




రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా బాధ్యతలు స్వీకరించిన ఆర్. వెంకటేశ్‌ను భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ప్రజలకు నిష్పాక్షికంగా, సమర్థవంతమైన సేవలందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలు అందిం చాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వెంకటేశ్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని అభిల షించారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శి పొన్నమోని మల్లేష్ యాదవ్, జిల్లా బీజేపీ ఆఫీస్ సెక్రటరీ సాబాద విజయ్ కుమార్, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు కాకులారం కృష్ణ కిట్టు, అత్తాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు స్టార్ చిన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మంద జగన్‌కు వారసిగూడ బోనాల ఆహ్వానం

సికింద్రాబాద్, జూలై 31(వార్త వేదిక సూర్య)



వారసిగూడ గంగ పుత్ర బోనాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బోనాల మహోత్సవాలకు హాజరు కావాలని సికిం ద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ ను జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కాంటే సంపత్ కుమార్, దేశబోయిన నర్సింగ్‌రావు, పూస రాజ్‌కుమార్ కలిసి మంద జగన్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి, బోనాల ఉత్సవాలకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంద వెంకటస్వామి, వైట్ల వెంకటాద్రి, చింతకింది మల్లేష్, ఆమంచ రాము, గబ్బెట రాజు, ఒగ్గు శ్రీధర్, మంద మురళి, కర్నాటి ఆనంద్, వల్లపు మురళి, సిహెచ్ శ్రీనివాస్, శ్యామల శివ, పాపయ్య, తౌటం సతీష్, తిరుమల రవి, చింతకింది సాయి, తిరుమల సంతోష్, ఆనందాస కరుణాకర్, పులి శివ, మార్కండేయ, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో 75 శాతం స్థానిక ఆదివాసుల రిజర్వేషన్ అమలుపై చర్యలు తీసుకుంటాం: మంత్రి సీతక్క



హైదరాబాద్, జూలై 31 ( వార్త వేదిక సూర్య )

ఏజెన్సీ ప్రాంతాల్లో పోలీస్ కానిస్టేబుల్ నియామకాలలో స్థానిక ఆదివాసులకు 75 శాతం రిజర్వేషన్ అమలుకు సంబంధించిన అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా పరిశీలిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా--శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) హామీ ఇచ్చారు. షెడ్యూల్డ్ ఏరియాల్లో జి.ఓ. ఎం.ఎస్. నెం.49 ప్రకారం స్థానిక ఆదివాసులకు రిజర్వేషన్ కల్పించాల్సి ఉన్నప్పటికీ, తాజా పోలీస్ కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్‌లో ఆ నిబంధన స్పష్టంగా పొందుపరచలేదని ఆదివాసి విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగి సంఘాల ప్రతినిధులు మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

వినతిపత్రంలో ఆదిలాబాద్, కొమురం భీమ్--ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు తదితర షెడ్యూల్డ్ ఏరియా పోలీస్ స్టేషన్ల పరిధిలో గత నోటిఫికేషన్ల మాదిరిగానే స్థానిక ఆదివాసులకు 75 శాతం రిజర్వేషన్‌ను స్పష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ నిబంధన అమలు కాకపోతే ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన ఆదివాసీ యువత ఉద్యోగ అవకాశాల్లో తీవ్ర అన్యాయం ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ప్రతినిధులు వివరించారు. మంత్రి సీతక్క వినతిపత్రాన్ని స్వీకరించి, సంబంధిత అంశాన్ని ప్రభుత్వ పరిశీలనకు పంపించి న్యాయమైన నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసి విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల సంతాపం



మరోవైపు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల మంత్రి సీతక్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన మరణం బాధాకరమని పేర్కొన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 73
శనివారం
01, ఆగస్టు 2026

# రేషన్ కార్డు ఈ-కేవైసీకి మరో అవకాశం..

## ఆగస్టు 31 వరకు గడువు పొడిగింపు

**రాజేంద్రనగర్, జులై 31 ( వార్త వేదిక సూర్య ) :**
రేషన్ కార్డుదారులకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. రేషన్ కార్డుల ఈ-కేవైసీ ప్రక్రియ గడువును ఆగస్టు 31 వరకు పొడిగించింది..రాష్ట్రంలో కొనసాగుతున్న భారీ వర్షాలు, ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) కార్యక్రమం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల పౌర సరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ-కేవైసీ పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఆగస్టు 31లోపు సమీప రేషన్ దుకాణంలో ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. అలాగే, లబ్ధిదారులు అవసరమైతే ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని కూడా తీసుకోవచ్చని ప్రభుత్వం వెల్లడించింది. ఈ నిర్ణయంతో రేషన్ కార్డుదారులకు మరింత వెసులుబాటు కలగనుంది.

# విద్యార్థుల స్కాలర్షిప్‌లు వెంటనే విడుదల చేయాలి: బీజేపీ డిమాండ్

**రాజేంద్రనగర్ జులై 31 ( వార్త వేదిక సూర్య ) :**



విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఫీజు బకాయి -- బీజేపీ లడాయి కార్యక్రమాన్ని శంషాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరేందర్ గౌడ్, బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి, భారతీయ జనతా యువ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థులు స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు బకాయిలను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.

# "నేటి ధృవీకరణ రేపటి ప్రజాస్వామ్య పరిరక్షణ"

## బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

**సికింద్రాబాద్, జూలై 31(వార్త వేదిక సూర్య)**



"నేటి ధృవీకరణ రేపటి ప్రజాస్వామ్య పరిరక్షణ" అని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పరిధిలోని ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అధికారులు వేగవంతంగా కొనసాగిస్తున్నారు. అర్హులైన ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన వివరాలను ధృవీకరిస్తున్నారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత సిబ్బంది పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించడమే ఈ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్య క్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, అవసరమైతే సవరణలు, మార్పులు, కొత్త నమోదుల కోసం రా×= కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# భూ అక్రమలపై ప్రశ్నిస్తే కేసులు పెడతారా -కట్ట స్వామి

## చెరువు భూ కబ్జా పై కలెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు

**గట్టుప్పల .జులై 31. వార్త వేధిక సూర్య:**



గట్టుప్పల్ మండలం లోని తెరట్టుపల్లి గ్రామానికి చెందిన సర్వే నెం 353 పెద్ద చెరువు కట్టను అక్రమంగా తొలగించారని, దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల నాయకులు కట్ట స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం ఇరిగేషన్ డి ఈ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వ్యవసాయ భూమిలోకి దారి కోసం చెరువు కట్టను తొలగించి, చెరువులోని మట్టిని తీసి తన భూమిలోకి దారి వేశారు అని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు కూడా పలుమార్లు ఫిర్యాదులు అందజేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది తమ వ్యవసాయ భూమికి దారి కోసం చెరువు కట్టను ధ్వంసం చేస్తుండగా తాను అడ్డుకున్నానని తెలిపారు. చెరువు కట్టను తొలగించి దారి ఏర్పాటు చేసుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరిన సమయంలో, చెరువు భూమికి ఎలాంటి సంబంధం లేని తనపై, తన తమ్ముడిపై అక్రమంగా కేసులు పెట్టడం సరికాదని ఆయన ఆరోపించారు. నాపై ఎన్ని కేసులు పెట్టినా న్యాయం కోసం న్యాయస్థానాల్లో పోరాడుతానని అన్నారు

# బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్‌కు ఘన సన్మానం



## శేర్లింగంపల్లి బీసీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ -- ప్రభాకర్ యాదవ్

**కూకట్‌పల్లి, జూలై 31 (వార్త వేదిక సూర్య) :**
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన ప్రభాకర్ యాదవ్ ను శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ బీజేపీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ నాయకులు అక్కినపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు, ములుగు జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ కొనదాల నరేష్ హాజరయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కినపల్లి సాయికుమార్ మాట్లాడుతూ, ప్రభాకర్ యాదవ్ రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం శేర్లింగంపల్లి ప్రాంతానికే గర్వకారణమని పేర్కొన్నారు. మంచి వ్యక్తిత్వం, ఓర్పు, సహనం కలిగిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ప్రజల సమస్యలపై స్పందించే నాయకత్వం కలిగిన ప్రభాకర్ యాదవ్ వంటి వ్యక్తి రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు చేపట్టడం బీసీ సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, తనకు రాష్ట్ర పార్టీ కల్పించిన ఈ బాధ్యత ఎంతో గౌరవప్రదమైనదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు, వారి హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని వర్గాల బీసీల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బీసీ యువతకు ఉపాధి, విద్య, సామాజిక సాధికారత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల సహకారంతో ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొనదాల నరేష్ మాట్లాడుతూ, ప్రభాకర్ యాదవ్ రాష్ట్ర స్థాయిలో మరింత సమర్థవంతంగా పనిచేసి బీసీ వర్గాల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి నాయకుడు ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రభాకర్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన నాయకత్వంలో ఓబీసీ మోర్చా రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శి కళ్యాణి దుర్గాప్రసాద్, పాపిరెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్ల బీజేపీ ముఖ్య నాయకులు, ఓబీసీ మోర్చా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సన్మాన కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపగా, శేర్లింగంపల్లి ప్రాంతంలో బీసీ వర్గాల అభివృద్ధికి మరింత సమన్వయంతో పనిచేయాలనే సంకల్పాన్ని నాయకులు వ్యక్తం చేశారు.

# తెలంగాణలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ సవరణ

## - ఇంటింటి సర్వేకు ఆగస్టు 10 వరకు గడువు.. అక్టోబర్ 19న తుది ఓటరు జాబితా విడుదల

**రాజేంద్రనగర్, జులై 31 ( వార్త వేదిక సూర్య ) :**


भारत निर्वाचन आयोग
ELECTION COMMISSION OF INDIA
Subject:- Special Intensive Revision (SIR) of Electoral Roll w.r.t. 01.10.2026 as the qualifying date-Revised Schedule-regarding.

తెలంగాణ రాష్ట్రంలో 01 అక్టోబర్ 2026ను అర్హత తేదీగా తీసుకుని చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి సంబం ధించిన షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం సవరించింది. ఈ మేరకు ఎన్నికల సంఘం కార్యదర్శి పవన్ దివాన్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి జూలై 30న పంపిన లేఖను పరిశీ లించిన ఎన్నికల సంఘం, గతంలో మే 14, జూలై 15న ప్రకటించిన షెడ్యూల్‌లో మార్పులు చేసింది. సవ రించిన షెడ్యూల్ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు మరింత సమయం కల్పించింది. కొత్త షెడ్యూల్ ప్రకారం బీఎల్‌వోలు ఇంటింటి సర్వేను జూన్ 25 నుంచి ఆగస్టు 10, 2026 వరకు నిర్వహిస్తారు. ఇదే గడువులో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ కూడా పూర్తి చేయనున్నారు. ఆగస్టు 17 (సోమవారం)ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేయనున్నారు. అనంతరం ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు కొత్త ఓటరు నమోదు, పేర్ల మార్పులు, తొలగింపులు, సవరణలకు సంబంధించిన దరఖాస్తులు, అభ్యం తరాలు స్వీకరిస్తారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అందిన దరఖాస్తులు, అభ్యంతరాలపై విచారణ నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటారు. అనంతరం అక్టోబర్ 19 (సోమవారం) తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.

సవరించిన షెడ్యూల్‌ను రాష్ట్రంలోని అన్ని ఎన్నికల అధికారులు, సిబ్బందికి వెంటనే తెలియజేయాలని, అన్ని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, అలాగే రాజకీయ పార్టీలకు కూడా లిఖితపూర్వకంగా సమా చారం అందించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ నిర్ణయంతో అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడానికి, వివరాలను సరిచేసుకోవడానికి, అవసరమైన అభ్యంతరాలు తెలియజేయడానికి మరింత సమయం లభించనుంది. రాష్ట్రంలో ఖచ్చితమైన, పారదర్శకమైన, సమగ్ర ఓటరు జాబి తాను రూపొందించడమే ఎన్నికల సంఘం లక్ష్యం అని పేర్కొంది.

# ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి



## ఖాళీ డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేసి అవసరమైన సదుపాయాలు కల్పించాలి

## పాలడుగు ప్రభావతి, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

**నల్లగొండ బ్యూరో, జులై 31 (వార్తా వేదిక సూర్య )**
పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలంటే ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేయడం అత్యవసరమని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఐద్వా ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన సర్వే అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రజలకు అందాల్సిన వైద్య సేవలు అనేక చోట్ల సిబ్బంది కొరత, మందుల కొరత, పరికరాల లేమి కారణంగా పూర్తిస్థాయిలో అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ తగిన సంఖ్యలో వైద్యులు లేకపోవడంతో రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందన్నారు. అవసరమైన పరీక్షల కోసం ప్రైవేట్ డయాగ్నస్టిక్ కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, దీంతో పేద ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవలు మరింత బలోపేతం చేయాలని, అత్యవసర విభాగాలు 24 గంటలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందు బాటులో ఉంచా లని, రక్తపరీక్షలు, స్కానింగ్, ఎక్స్‌రే, ఇతర నిర్ధారణ పరీక్షల కోసం ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, రోగులకు పడకలు, ఫ్యాన్లు, తగినంత విద్యుత్, వేచివుండే షెడ్లు, తల్లిపాలు ఇచ్చే గదులు వంటి ప్రాథమిక సౌకర్యాలు మెరుగుపరచాలని అన్నారు. రోగులు, వారి సహాయకులతో గౌరవప్రదంగా వ్యవహరించేలా సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వాలని కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అవసరమైన మందులు, వైద్య పరికరాలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, అన్ని నిర్ధారణ పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఉచితంగా నిర్వహించాలని అన్నారు. ఆసుపత్రుల్లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, పడకలు తదితర సౌకర్యాలు మెరుగుపరచాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు బలోపేతం చేయాలని, పేద ప్రజలకు ఉచిత, నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని, లేకపోతే ప్రజలను సమీకరించి ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని పాలడుగు ప్రభావతి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వ జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యురాళ్లు మనుల అరుణ, కొంపెల్లి కౌసల్య, ఐద్వా నాయకులు సూదిని కళమ్మ, డి.లలిత తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ



## కలెక్టర్ ను కలిసిన చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం

**గట్టుప్పల.జులై 31.వార్త వేదిక సూర్య**
నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన గట్టుప్పల చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం చేనేత కార్మికుల సంక్షేమ కొరకు సంఘం అభివృద్ధి కొరకు సహకరించాలని కలెక్టర్ ను కోరారు. కలిసిన వారిలో మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం,దోర్నాల నరేందర్, పిషికే రాంబాబు, నారని జగన్,సామల యాదయ్య,నామని వెంకటేశం,చేరుపల్లి చంద్రమోలి,చిలుకురి ఆంజయ్య,,కర్నాటి వెంకటేశం,చిలుకూరి నరేందర్,తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత

**గట్టుప్పల.జులై.31.వార్త వేదిక సూర్య:**
గట్టుప్పల మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు పిల్లలమర్రి స్వామి నారాయణ గుండెపోటు తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్ ఐదువేల రూపాయలను అందజేశారు.

## ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ

**వనపర్తి జులై 31 ( వార్తా వేదిక సూర్య ) :**



పానగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో దవాజీపల్లి, దొండాయిపల్లి, కొత్తపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సీపీఎం నాయకులు సర్వే నిర్వహించారు. పాఠ శాలల్లో టీచర్లు లేకపోవడంతో 3 తరగతులను ఒకే క్లాసులో కూర్చోబెట్టి బోధన జరుగుతుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు నిర్మించాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయకుంటే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## బోనాల పండుగ ఆహ్వాన పత్రిక

**వనపర్తి జులై 31( వార్తా వేదిక సూర్య ) :**



హైదరాబాద్లో జరగనున్న పెద్దమ్మ తల్లి బోనాల పండుగ ఆహ్వాన పత్రికను వనపర్తి డిపో డీఎం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పేరిట ఉన్న పత్రికను జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోవర్ధన్ సాగర్కు కూడా అందించారు. బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని డీఎం తెలిపారు.

## టౌన్ హాల్ పనులు పూర్తి చేయాలి

**వనపర్తి జులై 31( వార్తా వేదిక సూర్య ) :**



పాత మార్కెట్ యార్డులో నిర్మించిన టౌన్ హాల్ను నెల రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. టౌన్ హాల్ను పరిశీలించిన ఆయన పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సౌండ్ ప్రూఫింగ్, ఫర్నిచర్, పచ్చదనం పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# నాగర్‌కర్నూల్




## ఎస్ఐర్ ప్రక్రియ పూర్తి

**వనపర్తి జులై 31 ( వార్తా వేదిక సూర్య ) :**

పెబ్బేరు మండలం బునియాదిపూర్లో ఎస్ఐఆర్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని కాంగ్రెస్ బీఎల్ఎ-2 శ్యామ్ తెలిపారు. గ్రామంలో 1,116 మంది ఓటర్లకు ఫారాలు పంపిణీ చేయగా, 1039 మంది సమర్పించారని, కంప్యూటరీకరణ పూర్తయిందన్నారు. 61 మంది ఇతర ప్రాంతాలకు తరలిపోగా, 16 మంది మృతి చెందినట్లు తెలిపారు. సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు తెప్ప బాబు ఎన్నిక

**నాగర్ కర్నూల్ రూరల్ జులై 31( వార్త వేదిక సూర్య ):**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతనంగా ఎన్నికైన తెప్ప బాబు అధ్యక్షుడిని మరియు ఉపాధ్యక్షుడు వెంకటయ్య, కార్యదర్శి చాపల వెంకటయ్య, డైరెక్టర్ లు జంగయ్య, తెప్ప నరసింహ, లక్ష్మయ్య లను ఘనంగా శాలువాలతో సన్మానించిన నాగర్ కర్నూల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మండల అధ్యక్షుడు గూళ్ళ హరికృష్ణ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తెప్ప రుద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల అల్లోజీ, జిల్లా నాయకులు గొడుగు సహదేవుడు, జిల్లా కార్యదర్శి తవిటి నిరంజన్.నాగర్ కర్నూల్ కేసరి సముద్రం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు తెప్ప బాబు మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గా నన్ను ఎన్నిక చేయడం చాలా సంతోషంగా ఉంది. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తాను అని. మత్స్య కారులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తిరుపతయ్య, రాజేందర్, రాజు, రాము తవిటి నరసింహ , శివ, తెప్ప జనార్దన్, శోభన్, తవిటి శంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు...

**మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 31 (వార్త వేదిక సూర్య ):**



దివంగత బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి కి జడ్చర్లలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అశ్రునివాళులు అర్పించిన నాయకులు, పార్టీ బలోపేతం మరియు ప్రజాసేవలో ఆయన అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని సంకల్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన చూపిన మార్గంలో నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య, పిట్టల మురళి, రఘుపతి రెడ్డి, ఇమ్ము సుదర్శన్, మాజీ కౌన్సిలర్ కొట్ల ప్రశాంత్ రెడ్డి, మహేష్, నరసింహ, కొండల్, కరాటే శ్రీను, గిరి యాదవ్, అమీర్, బీకేఆర్, సాగర్, శ్రీనివాస్ యాదవ్, సూరి, శాంతు చారి, రాజేందర్ గౌడ్, దర్శన్, గిరి సత్యం, మహమూద్, రాజు, ఇబ్రహీం, షఫీ, శంకర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వ రాయితీలు అందేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వ్యవసాయ, ఉద్యాన శాఖల పనితీరుపై సమీక్ష

**నాగర్ కర్నూల్ జులై 31(వార్త వేదిక సూర్య ) :**



నాగర్‌కర్నూల్ జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయా లేదా అనే అంశంపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శుక్రవారం సాయంత్రం వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు పాల్గొన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు, సబ్సిడీల పంపిణీ, పంటల విస్తరణ, అవగాహన కార్యక్రమాలు, రైతుల సమస్యలు తదితర అంశాలపై శాఖల వారీగా మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులైన రైతులకు సకాలంలో చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వ పథకాలపై సరైన సమాచారం లేక నష్టపోయే పరిస్థితి తలెత్తకుండా గ్రామస్థాయిలోనే విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

మండల వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ..

ప్రతి ఏ.ఈ.ఓ తమ క్లస్టర్ లోని రైతులు 100 ఎకరాల్లో కూరగాయలు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

కూరగాయల సాగు చేస్తే రైతులకు ఒక ఎకరానికి 3000 రూపాయల నుండి 5000 రూపాయల వరకు రాయితీ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అందిస్తున్న వివిధ రకాల రాయితీలు, సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలు పారదర్శకంగా అర్హులైన రైతులకు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక సూచనలు, వ్యవసాయ సలహాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు.

ముఖ్యంగా ఉద్యాన పంటల సాగు విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, కూరగాయల సాగు ద్వారా రైతులు తక్కువ వ్యవధిలో అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నందున ఉద్యాన శాఖ అధికారులు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వం ఉద్యాన పంటలకు అందిస్తున్న సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్, మొక్కల పంపిణీ, ఇతర ప్రోత్సాహకాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు.

అదేవిధంగా ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తోందని, ఈ పంట సాగు వల్ల రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం లభించే అవకాశం ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, మొక్కల పంపిణీ, నిర్వహణ విధానాలు, మార్కెటింగ్ సదుపాయాలపై రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి రైతులను ప్రోత్సహి ంచాలని కలెక్టర్ ఆదేశించారు.

వ్యవసాయ, ఉద్యాన శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని,ప్రతి మండలంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులతో నిరంతరం మమేకమై ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని, పంటల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని చెప్పారు.

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని, ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వంపై నమ్మకం పెంచుకునేలా పారదర్శకంగా సేవలు అందించాలని, అర్హులైన ఒక్క రైతు కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, హార్టికల్చర్ అధికారి వెంకటేశం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను పంపించాలి



### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,

**నాగర్ కర్నూల్ రూరల్ జులై 31 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను ప్రభుత్వ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పథకం సకాలంలో సాధించాలంటే క్షేత్రస్థాయిలో అధికారులు మరింత అప్రమత్తంగా పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు.

శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఇన్చార్జి పిడి హౌసింగ్ గోపాల్ నాయక్ లతో కలిసి హౌసింగ్ ఏఈలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత లబ్ధిదారుల వివరాల ఎంపిక తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పథకం అమలులో పారదర్శకత, వేగం, సమర్థతకు ప్రాధాన్యతనిస్తూ అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలు అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసి, అర్హుల పూర్తి వివరాలను నిర్ణీత గడువులోగా జిల్లా కేంద్రానికి పంపించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలను ముమ్మరం చేయాలని, జిల్లాలోని అన్ని మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్‌ను వేగవంతంగా పూర్తి చేసి అర్హుల తుది జాబితాలను సిద్ధం చేసి వెంటనే జిల్లా కలెక్టరేట్‌కు పంపించాలని సూచించారు.

గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు, గృహరహిత కుటుంబాలు, అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి రెండో విడతలో ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల వివరాలను పంపించడంలో ఎలాంటి జాప్యానికి తావివ్వొద్దని స్పష్టం చేశారు. మండలాల వారీగా అర్హుల జాబితాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, అవసరమైన అన్ని వివరాలతో వెంటనే జిల్లా కేంద్రానికి సమర్పించాలని సూచించారు.

సమాచారం పంపడంలో నిర్లక్ష్యం లేదా ఆలస్యం జరిగితే పథకం అమలు కూడా జాప్యానికి గురయ్యే అవకాశం ఉంటుందని, ప్రతి అధికారి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ అర్హుల ఎంపికలో పూర్తి పారదర్శకతను కొనసాగించాలని తెలిపారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు జాబితాలో చోటు దక్కకుండా, అదే సమయంలో నిజమైన అర్హులు ఒక్కరూ మినహాయింపుకు గురికాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వానికి పంపించి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, పథకం అమలులో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనమే విజయానికి మూలమని, ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారిగా పనిచేయాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో డిపిఓ శ్రీరాములు, హౌసింగ్ ఏఈ లు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రను తిప్పికొట్టాలి

**నాగర్ కర్నూల్ జులై 31( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తుకు ఆధారమైన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వం ఎత్తివేసే కుట్ర చేస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.

ఢిల్లీలో విద్యార్థుల న్యాయం కోసం పోరాడిన కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు అన్యాయం జరుగుతుంటే మీరు చేస్తున్నది ఏమిటని ఎద్దేవా చేశారు.

ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులు, తల్లిదండ్రులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సరిగా అందకపోవడంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో పడిందని తెలిపారు.

ఫీజులు కట్టలేక పేద విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేస్తున్నారని, కావాలనే నిధులు విడుదల చేయకుండా పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. ఇది సామాజిక న్యాయానికి విరుద్ధం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులే ఈ పథకం ద్వారా ఎక్కువగా లబ్ధి పొందుతున్నారు. దీన్ని ఎత్తేయడం అంటే సామాజిక న్యాయాన్ని దెబ్బతీయడమే అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుందని స్పష్టం చేశారు.

మా డిమాండ్లు పెండింగ్‌లో ఉన్న ఎనిమిది వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.ఈ విద్యా సంవత్సరం నుండే పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి.

ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు ఫీజుల కోసం విద్యార్థులను వేధించవద్దు.

ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల ఫీజు రీయింబర్స్టెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని పెద్దయ్య యాదవ్ హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ జిల్లా బిసి మహిళా అధ్యక్షురాలు సిహెచ్ రేణుక మహిళా నాయకురాలు లలిత బీసీ రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్,గంగోజి బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజ్ నాయకులు రిపోర్టర్ శ్రీనివాసులు,మౌలానా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీబీజీ రామ్ జి పథకం ఉద్యోగులకు పే స్కేల్ అమలుచేయాలి



**నాగర్‌కర్నూల్ రూరల్ జులై 31 (వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లాలో వీబీజీ రామ్ జి - సాంకేతిక సహాయకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సాంకేతిక సహాయకులు ఏపీవోలు,ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఆ సంఘం జేఏసీ చెర్మన్, వాయిస్ చెర్మన్, నాయకులు మాట్లాడుతూ వీబీజీ రామ్ జి పథకం లో 2006 నుంచి పనిచేస్తున్నాము.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే పే స్కెల్ ఇస్తామని ఇంద్రవెల్లి సభలో మంత్రి సీతక్క తెలిపారు. పే స్కేల్ అమలు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని స్టేట్ జేఏసీ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నాము. నాలుగో రోజు షట్ డౌన్.. పెన్ డౌన్ కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ పథకం కింద పని చేస్తున్నామని, అయితే క్షేత్ర స్థాయిలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వాటిని పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.ప్రధానంగా ఒకే సాంకేతిక సహాయకుడు 5 నుండి 8 గ్రామాల బాధ్యత చూడాల్సి వస్తుండటంతో, ప్రతి స్థాయిలో లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయలేకపోతున్నాము. దీనికి తోడు పరికరాల కొరత ఏర్పడింది.పనులు సులభంగా చేయడానికి ప్రభుత్వం తరపున ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

డిమాండ్ అలోకేషన్ సమస్య కూడా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రతి నెల ఒకటో తారీఖు జీతాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.తమ సమస్యలను పరిగణలోకి తీసుకొని తక్షణమే పరిష్కరించాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమం లో 20 మండలాల వీబిజి రాంజీ ఉద్యోగులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 73
శనివారం 01, ఆగష్టు 2026




## వర్షాల నేపథ్యంలో ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి:

### నవాబుపేట ఎస్ఐ వాకిటి. నరేందర్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 31 (వార్త వేదిక సూర్య ):

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వాగులు, వంకలు, చెరువులు, కాలువల సమీపంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని నవాబుపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ వాకిటి. నరేందర్ సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే ముఖ్యమని పేర్కొంటూ వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

భారీ వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని, వాగులు, వంకలు, చెరువులు, కాలువలను దాటేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగల సమీపానికి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, చిన్నారులను నీటి ప్రవాహాల వద్దకు వెళ్లనివ్వకూడదన్నారు. వర్షాల సమయంలో చెట్ల కింద నిలబడకుండా ఉండాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

రైతులు కూడా పొలాల్లోకి వెళ్లే ముందు పరిస్థితులను పరిశీలించాలని, నీరు నిలిచిన ప్రాంతాల్లో వ్యవసాయ పనులు చేయకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలను సురక్షిత ప్రదేశాల్లో నిల్వ చేయాలని, ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో పొలాల్లో పనిచేయకుండా ఉండాలని సూచించారు. పశువులను సురక్షితమైన ఎత్తైన ప్రదేశాలకు తరలించాలని, వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వాకిటి నరేందర్ కోరారు.

ప్రజలు ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా 100 లేదా 112 పోలీస్ అత్యవసర సేవలకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించి, సురక్షితంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## అమెరికా పర్యటనలో తెలంగాణ ప్రతినిధుల అధ్యయనం..

### తెలంగాణలో వైన్ టూరిజం అభివృద్ధికి కొత్త అవకాశాలు..

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 31 (వార్తా వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్రంలో వైన్ టూరిజం అభివృద్ధికి విశాల అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. అమెరికా పర్యటనలో భాగంగా ఆయనతో పాటు ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వర్జీనియా రాష్ట్రంలోని లీస్‌బర్గ్‌లో ఉన్న స్టోన్ టవర్ వైనరీతో పాటు అష్‌బర్న్ ప్రాంతంలోని మరో వైనరీని సందర్శించి అక్కడి నిర్వహణ, వైన్ తయారీ ప్రక్రియలను పరిశీలించారు.ద్రాక్ష సాగు నుంచి వైన్ తయారీ, ఫెర్మెంటేషన్, నిల్వ, బాట్లింగ్, నాణ్యత ప్రమాణాలు, మార్కెటింగ్ విధానాలపై వైనరీ ప్రతినిధులతో వారు విస్తృతంగా చర్చించారు. అలాగే వైనరీలను పర్యాటకంతో అనుసంధానిస్తూ గైడెడ్ టూర్లు, హాస్పిటాలిటీ సేవలు, సందర్శకులకు ప్రత్యేక అనుభూతులు కల్పించే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, హైదరాబాద్‌కు సమీపంలోని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ద్రాక్ష తోటలు, వైనరీల ఆధారంగా వైన్ టూరిజం అభివృద్ధి చేసేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. వాతావరణం, భూసంపద, పెట్టుబడి అవకాశాలను అధ్యయనం చేసి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాటాడుతూ, వైన్ టూరిజం అభివృద్ధి ద్వారా ద్రాక్ష రైతులకు మెరుగైన ఆదాయం లభించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. తెలంగాణ పర్యాటక విధానం 2025--30లో భాగంగా వినూత్న పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. రాష్ట్రంలో తొలిసారిగా వైనరీ వాక్‌త్రూ అనుభూతితో కూడిన వైన్ యార్డ్ రిసార్ట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ద్రాక్ష సాగు నుంచి వైన్ తయారీ వరకు మొత్తం ప్రక్రియను సందర్శకులు ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం ఉండటంతో పాటు సంప్రదాయ 'గ్రేప్ స్టాంపింగ్' అనుభూతిని కూడా అందించనున్నట్లు వెల్లడించారు.

# జిల్లా క్లబ్ నిర్మాణంపై హైకోర్టు సీరియస్

### అనుమతులపై వివరణ కోరుతూ అధ్యక్షుడు, కార్యదర్శులకు నోటీసులు....

మహబూబ్‌నగర్, జూలై 31 (వార్త వేదిక సూర్య):

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా క్లబ్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న నూతన భవనానికి ప్రభుత్వ అనుమతులు లేవని ఆరోపిస్తూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. క్లబ్ అధ్యక్షుడు, కార్యదర్శులకు వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేస్తూ, కేసు తదుపరి విచారణను ఆగస్టు 19కు వాయిదా వేసింది.

ఈ విషయాన్ని శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో "నేనుసైతం" స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ శాఖతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందకుండానే సుమారు రూ.12 కోట్ల వ్యయంతో నాలుగు అంతస్తుల భవన నిర్మాణం చేపట్టారని ఆరోపించారు.

జిల్లా కోర్టు, అర్బన్ తహసీల్దార్ కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయం వంటి కీలక ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలో ఉన్న భద్రతాపరంగా సున్నితమైన ప్రాంతంలో ఇలాంటి భారీ నిర్మాణం కొనసాగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ నిర్మాణాన్ని నిలిపివేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. విచారణ సందర్భంగా నిర్మాణానికి అవసరమైన అనుమతులు లేవని ప్రభుత్వం న్యాయస్థానానికి తెలియజేసిందని, అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని హైకోర్టు ప్రశ్నించినట్లు వివరించారు.





న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని, చట్టబద్ధమైన చర్యలు పూర్తయ్యే వరకు తమ న్యాయపోరాటం కొనసాగుతుందని దిడ్డి ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులపై కఠిన పర్యవేక్షణ

### ఎంపీడీఓకు వినతి...

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 31 (వార్తావేదిక సూర్య):

కాకర్లపహాడ్ గ్రామ పంచాయతీలో చేపట్టే అన్ని అభివృద్ధి పనులు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018, ప్రభుత్వ నిబంధనలు, ఆర్థిక నియమాలు మరియు అమలులో ఉన్న మార్గదర్శకాల ప్రకారమే నిర్వహించేలా కఠిన పర్యవేక్షణ చేపట్టాలని కోరుతూ గ్రామానికి చెందిన తానెం సత్యనారాయణ శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)కి వినతిపత్రం సమర్పించారు.



గ్రామ పంచాయతీలో ఏ పని వాస్తవంగా పూర్తికాకుండానే తప్పుడు రికార్డులు, నకిలీ కొలత పుస్తకాలు (ఎం.బి.), తప్పుడు బిల్లులు లేదా ఇతర పత్రాల ఆధారంగా ప్రభుత్వ నిధులు విడుదల కాకుండా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మరియు సంబంధిత అధికారులకు తక్షణ లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు.

ప్రతి అభివృద్ధి పనిని క్షేత్రస్థాయిలో భౌతికంగా పరిశీలించి, పని పూర్తయినట్లు నిర్ధారించిన తర్వాత మాత్రమే బిల్లులను ఆమోదించి చెల్లింపులు జరపాలని వినతిలో పేర్కొన్నారు. అలాగే గ్రామసభ తీర్మానాలు, పరిపాలనా అనుమతులు, సాంకేతిక అనుమతులు తదితర నిబంధనలు పూర్తిగా అమలవుతున్నాయో లేదో నిరంతరం పర్యవేక్షించాలని కోరారు.

వినతిపత్రంపై తీసుకున్న చర్యల వివరాలను రాతపూర్వకంగా తెలియజేయడంతో పాటు, సంబంధిత అధికారులకు జారీ చేసిన ఆదేశాల ప్రతులను కూడా అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిధుల వినియోగంలో ఏవైనా నిబంధనల ఉల్లంఘనలు లేదా అక్రమాలు తేలితే, సంబంధిత చట్టాలు మరియు ప్రభుత్వ నియమాల ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఘన సన్మానం

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 31 (వార్త):



జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

పదవీ విరమణ పొందిన భూపాల్ రెడ్డి (ఎస్ఐ-2, మహబూబ్‌నగర్ రూరల్), సుదర్శన్ రెడ్డి (ఎస్ఐ-వి.ఆర్.), శ్రీనివాసులు (ఏఎస్ఐ, టూ టౌన్), ప్రభాకర్ (పీసీ-563, వన్ టౌన్)లకు శాలువా కప్పి జ్ఞాపికలు అందజేసి వారి సేవలను ఎస్పీ అభినందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అంకితమైన గొప్ప సేవ అని పేర్కొన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించిన

ఈ అధికారులు యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ రమణారెడ్డి, ఏఓ రుక్మిణి భాయ్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, ఆర్ఐ అడ్మిన్ కృష్ణయ్య, ఆర్ఐ హెచ్‌జీస్ అశోక్ కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్లు మధు, అశోక్ శెట్టి, బాల్‌రాజ్, ఇతర అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆగస్టు నెలంతా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలు

ర్యాలీలు, ధర్నాలు, బహిరంగ సభలకు ముందస్తు అనుమతి తప్పనిసరి --

జిల్లా ఎస్పీ డి. జానకి....

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 31 (వార్త వేదిక సూర్య):

మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని 2026 ఆగస్టు 1 నుంచి 31 వరకు పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి. జానకి, తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సెక్షన్--30 అమలులో ఉన్న కాలంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా పెద్ద సంఖ్యలో




ప్రజలు పాల్గొనే కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

నిబంధనలను ఉల్లంఘించి ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అలాగే సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు లేదా సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రచారం చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని, సభలు లేదా ఇతర బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని ఎస్పీ సూచించారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## దళిత, మైనార్టీ జర్నలిస్టులపై వివక్ష....?

### అక్రిడిటేషన్ వ్యవహారంలో డీపీఆర్వోపై ఆర్‌టీఐ దరఖాస్తు...

### చివరి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ వచ్చే వరకు పోరాటం: టిడబ్ల్యూజేఎఫ్...

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 31(వార్త వేదిక సూర్య ):

మహబూబ్‌నగర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో అవకతవకలు, వివక్ష చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా నాయకులు సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కింద జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు.

టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పానుగంటి సురేందర్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి లింగగళ్ల నరసింహులు శుక్రవారం దాఖలు చేసిన దరఖాస్తులో అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఎంపిక ప్రమాణాలు, తిరస్కరణలకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించాలని కోరారు.

ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్, సీనియర్ జర్నలిస్టు బండి విజయకుమార్ విడుదల చేసిన ప్రకటనలో జిల్లాలో పలువురు వర్కింగ్ జర్నలిస్టులకు ఇప్పటికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు కాలేదని పేర్కొన్నారు. గతంలో అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులకు సైతం రెండు కార్డులు, డిగ్రీ, అటెండెన్స్, క్లిప్పింగ్స్ వంటి నిబంధనలను కారణంగా చూపుతూ కార్డులు నిలిపివేస్తున్నారని ఆరోపించారు.

అదే సమయంలో, ఇదే నిబంధనలు వర్తింపజేయకుండా కొందరికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేశారని, ముఖ్యంగా దళిత, మైనార్టీ జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు.

అక్రిడిటేషన్ ప్రక్రియలో జిల్లా అధికారులు కమిటీ నిర్ణయమని చెబుతుండగా, కమిటీ సభ్యులు మాత్రం సమాచార శాఖ అధికారులే అడ్డుకుంటున్నారని పేర్కొంటున్నారని, ఈ పరిస్థితి గందరగోళానికి దారితీస్తోందని విమర్శించారు.

జిల్లాలో అక్రిడిటేషన్ రాని ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు న్యాయం జరిగే వరకు టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగుతుందని బండి విజయకుమార్ స్పష్టం చేశారు. బాధిత జర్నలిస్టులు జిల్లా కమిటీ, ప్రెస్ క్లబ్‌ను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# మహబూబ్‌నగర్

## కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిని కలిసిన బీజేపీ ఎంపీలు

తెలంగాణ అభివృద్ధిపై వినతి..

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 31 (వార్త వేదిక సూర్య ):

తెలంగాణ బీజేపీ ఎంపీలు శ్రీమతి డి.కె. అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోడం నగేష్, ఈటల రాజేందర్‌లతో కలిసి మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ ఒ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన (పీఎంజీఎస్ వై ) కింద తెలంగాణకు మరిన్ని గ్రామీణ రహదారులను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. అలాగే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎం ఏ వై ) కింద అర్హులైన పేద కుటుంబాలకు అధిక సంఖ్యలో గృహాలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారుల విస్తరణ, పేదల సొంతింటి కల సాకారం దిశగా కేంద్ర ప్రభుత్వం మరింత సహకారం అందించాలని ఎంపీలు కోరినట్లు తెలిపారు.

## ఎమ్మార్వో మల్లిఖార్జున్ రావుకు ఘన సన్మానం...

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 31(వార్త వేదిక సూర్య ):



మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) మల్లిఖార్జున్ రావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ సేవల్లో అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

ఈ కార్యక్రమంలో గండీడ్ మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్, వెన్నచేడ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, గండీడ్ మండల టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పగిద్యాల బోరుకృష్ణయ్య తదితరులు పాల్గొని మల్లిఖార్జున్ రావుకు శుభాకాంక్షలు

## కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై గ్రామస్థాయి సమీక్ష సమావేశాలు.....

మహబూబ్ నగర్ బ్యూరో జులై 31(వార్త వేదిక సూర్య ):



దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) ఆదేశాల మేరకు చిన్నచింతకుంట మండలంలోని అలీపూర్, మధుర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యే సోదరుడు జి. భాస్కర్ రెడ్డి హాజరై గ్రామ కార్యకర్తలతో పార్టీ సంస్థాగత నిర్మాణం, గ్రామ కమిటీల ఏర్పాటు, రానున్న కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పార్టీ విస్తరణకు చేపట్టాల్సిన చర్యలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తల పాత్ర, గ్రామాభివృద్ధికి అనుసరించాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎ. మధుసూదన్ రెడ్డి, చిన్నచింతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె. వెంకటేష్ యాదవ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, మహమూద్,తెలుగు వెంకటేష్,గూడూరు శేఖర్, ఈనాడు బాలరాజు, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు భరత్ రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి -- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అనే నినాదంతో ప్రజల ఆశయాల సాధనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

## ర్యాలీలు, ధర్నాలు, బహిరంగ సభలకు ముందస్తు అనుమతి తప్పనిసరి --

### జిల్లా ఎస్పీ డి. జానకి....

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 31 (వార్త వేదిక సూర్య):

మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని 2026 ఆగస్టు 1 నుంచి 31 వరకు పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి. జానకి, తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సెక్షన్--30 అమలులో ఉన్న కాలంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు లేదా సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రచారం చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని, సభలు లేదా ఇతర బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని ఎస్పీ సూచించారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## నలుగురు బాల కార్మికుల రక్షణ...

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 31 (వార్త వేదిక సూర్య):

ఆపరేషన్ ముస్కాన్--12 లో భాగంగా నవాబుపేట మండలంలోని పలు వ్యాపార సంస్థల్లో నిర్వహించిన తనిఖీల్లో నలుగురు బాల కార్మికులను అధికారులు రక్షించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న నలుగురు యజమానులపై బాల మరియు కిశోర కార్మికుల (నిషేధం మరియు నియంత్రణ) చట్టం--1986 ప్రకారం కేసులు నమోదు చేశారు. రక్షించబడిన బాలలను పునరావాసం కోసం సంబంధిత అధికారులకు అప్పగించారు. బాల కార్మికులను నియమిస్తే కఠిన చర్యలు తప్పవని నవాబుపేట ఎస్ఐ వి. నరేందర్ హెచ్చరిస్తూ, ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా కార్మిక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్‌లో
# జిల్లా నిరుద్యోగులకు అన్యాయం

**ఇతర జిల్లాల కానిస్టేబుళ్లను వారి సొ కేడర్లకు బదిలీ చేయాలి**

**వాస్తవ ఖాళీలు గుర్తించి నోటిఫికేషన్ సవరించాలి: ఏఐవైఎఫ్**

**మండల నూతన కమిటీ ఎన్నిక**



మోటకొండూరు/వార్త వేదిక సూర్య :-. రాష్ట్ర ప్రభుత్వం జూలై 29న విడుదల చేసిన పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో యాదాద్రి భువనగిరి జిల్లాకు సివిల్, ఏఆర్ కానిస్టేబుల్ ఖాళీలు కేటాయించకపోవడం వల్ల జిల్లా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ అన్నారు. శుక్రవారం మోటకొండూరులో బీరకాయల మధు అధ్యక్షతన జరిగిన ఏఐవైఎఫ్ మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవో 317 ప్రకారం గతంలో రాచకొండ పరిధిలో ఉన్న యాదాద్రి జిల్లాకు నల్లగొండ, సూర్యాపేట జిల్లాల కానిస్టేబుళ్లను కేటాయించారని, జిల్లాను ప్రత్యేక కమిషనరేట్ పరిధిలోకి తెచ్చి 6 నెలలు గడుస్తున్నా వారిని సొంత జిల్లాలకు బదిలీ చేయకపోవడం వల్లే ఇక్కడ ఖాళీలు చూపడం లేదన్నారు. వెంటనే వారిని స్థానిక కేడర్లకు బదిలీ చేసి, వాస్తవ ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ మాట్లాడుతూ.. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, యువతపై జరిగిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజ్, నాయకులు సాయికుమార్, పాండు తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

మహాసభలో ఏఐవైఎఫ్ మోటకొండూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బీరకాయల మధు, ప్రధాన కార్యదర్శిగా గొట్టిపాముల సునీల్ కుమార్, సహాయ కార్యదర్శిగా దేవల్ల కృష్ణ, కోశాధికారిగా పల్లె ప్రవీణ్ ఎన్నికయ్యారు.

# "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య**



భువనగిరి టౌన్ జూలై 31, వార్త వేదిక సూర్య

భువనగిరి: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న "జైల్ భరో" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (జ×ుఖ), అఖిల భారత కిసాన్ సభ (ూ×ఖూ), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ూ×ూఔఖ) సంయుక్త పిలుపు మేరకు చేపట్టనున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని శనివారం స్థానిక దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనంలో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్. వీరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులు దీర్ఘకాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు దెబ్బతింటున్నాయని విమర్శించారు. రోజువారీ పని గంటలను 8 గంటల నుంచి 12 గంటలకు పెంచడం, "హైర్ అండ్ ఫైర్" విధానాలను ప్రవేశపెట్టడం, కనీస వేతనాలు, సామాజిక భద్రతను బలహీనపరచడం వంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తూ నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కారణంగా దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటల వ్యయానికి 50 శాతం కలిపి కనీస మద్దతు ధర ప్రకటించాలని, రైతులకు రుణ విమోచన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించే చర్యలను నిలిపివేయాలని, విద్యుత్ సవరణ బిల్లు-2025ను ఉపసంహరి ంచుకోవాలని, ఉచిత విద్యుత్ రద్దు ప్రయత్నాలను విరమించుకోవాలని, అలాగే ఆహార భద్రతా చట్టం కింద పేదలకు అందించే బియ్యంలో కోత విధించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలకమైన 'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తితో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చిన ఆయన, ఆగస్టు 10న నిర్వహించే "జైల్ భరో" కార్యక్రమంలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి. జహంగీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య, జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు తదితరులు పాల్గొన్నారు



## యాదాద్రి భువనగిరి

## జిల్లాలో పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఘన సత్కారం







భువనగిరి టౌన్ జూలై 31వార్త వేదిక సూర్య : యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు ఎస్పీ వివిధ ప్రాంతాల్లో పోలీసు శాఖలో స ం దీ ం్ఘ కా ల ం అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించిన సిబ్బందిని ఎస్పీ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పదవీ విరమణ పొందిన అధికారులు అందించిన సేవలు పోలీసు శాఖకు ఆ ద ర్శ ప్రా య ం వ ం ని కొనియాడారు. సత్కారం పొందిన వారిలో తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ ఎం.డి. కాజా లతీఫ్, భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ ఎం.డి. నుస్రత్ అలీ, చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ కె. శ్రీనివాసులు ఉన్నారు. పదవీ విరమణ అనంతరం వారు, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. పోలీసు శాఖకు, సమాజానికి వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# ప్రమాదకర గుంతలు వెంటనే పూడ్చాలని ఆర్అండ్‌బీ అధికారులకు వినతి



భువనగిరి టౌన్ జూలై 31, వార్త వేదిక సూర్య

భువనగిరి: పట్టణంలోని 22వ, 8వ వార్డుల పరిధిలో నల్లగొండ చౌరస్తా సమీపంలో, న్యూ రామ్‌నగర్‌కు వెళ్లే మలుపు వద్ద రహదారిపై ఏర్పడిన ప్రమాదకర గుంతలను వెంటనే పూడ్చి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని వార్డు కౌన్సిలర్లు జాలిగం విష్ణు, తాహెరా బబ్లు ఆర్‌అండ్‌బీ (=ఐదీ) డీఈఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రహదారి పై ఏర్పడిన గుంతల కారణంగా ప్రతిరోజూ స్కూల్ విద్యార్థులు, వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఆర్‌అండ్‌బీ డీఈఈ సమస్యపై సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టి గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు జాలిగం విష్ణు, తాహెరా బబ్లు, నాయకులు కొల్తూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలడుగులో మొక్కల పంపిణీ



మోత్కూరు, జూలై 31 ( వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పాలడుగు రామాలయం ప్రాంగణంలో సర్పంచ్ అంతటి భగవంత్ మొక్కలు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్. ఏ ఈ. శివకుమార్, పంచాయతీ కార్యదర్శి వంగూరు నరేష్, స్థానికులు గూదే మధుసూదన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పొందాలి

**- సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య**

**- జెడ్పీహెచ్ఎస్ కొమ్మాయిగూడెంలో అవగాహన సదస్సు**






రామన్నపేట( వార్తా వేదిక సూర్య) జూలై 31

విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పొంది ఉండాలని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య అన్నారు. మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల న్యాయ సేవ అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ సుక్క శ్రావణ్ కుమార్, ప్యానల్ అడ్వకెట్ కూనూరు శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాల కార్మిక చట్టాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, ప్రాథమిక విధులు, బాలల రక్షణ, బాలల హక్కులు, సేఫ్ టచ్ -- అన్‌సేఫ్ టచ్ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. బాలల భద్రత, హక్కుల పరిరక్షణ, విద్య ప్రాధాన్యత మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ప్రతి విద్యార్థి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కానుగంటి శ్రీశైలం, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సఫియా బేగం, అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాలల స్థానం ఎక్కడ...?

**- మాలలపై చిన్నచూపు చూపిస్తున్న ఎమ్మెల్యే**

**- కూచిమల్ల నాగేష్, మాలమహానాడు మండల అధ్యక్షులు**



వలిగొండ జూలై 31 (వార్తా వేదిక సూర్య)

వలిగొండ మండలంలోని మాలలకు అన్ని రకాలుగా అన్యాయం జరుగుతుందని మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ విలేకరుల సమావేశంలో ఒక ప్రకటన విడుదల చేసి ఆవేదన వ్యక్తం చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండల పిఎసిఎస్ నూతన పాలకవర్గాన్ని, మండల పరిధిలోని వెంకటపురం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొని ఇటీవల ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. పిఎసిఎస్ పాలకవర్గంలో, శ్రీమత్స్యగిరిలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పాలకవర్గంలో మాల కులస్తులకు అవకాశం కల్పించలేదని, ఇదంతా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కనుసైగల్లోనే జరిగిందని ఆయన అన్నారు. ఎలక్షన్లలో మాలల ఓటు బ్యాంక్ కావాలి కానీ మాలలకు పదవులలో సముచిత స్థానం కల్పించడంలో మీరెందుకు వివక్ష చూపిస్తున్నారో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ మండల మాలలకు సమాధానం చెప్పాలన్నారు. ఆనాడు మీ గెలుపు కోసం ముందుండి పనిచేసిన మాలలకు నేడు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఎలా ఊరుకుంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల నాయకులైనా మాపై ఆలోచన చేయలేదంటే మాలలపై ఇంత కక్ష ఎందుకో చెప్పాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముందు ముందు వివక్ష లేకుండా మాలలకు సముచిత స్థానం కల్పించి గౌరవించాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు.

# ప్రముఖ సినీ నటుడు సోనుసూద్‌ను కలిసిన రాజమాత ఫౌండేషన్ సభ్యులు





మోత్కూరు, జూలై 31 (వార్త వేదిక సూర్య): ప్రముఖ సినీనటుడు సోనుసూద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన రాజమాత ఫౌండేషన్ సభ్యులు ముంబై ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ తాము చేస్తున్న ఫౌండేషన్ సేవలను సోనుసూద్ అభినందించినట్లు చెప్పారు. త్వరలో రాజమాత ఫౌండేషన్ ఎడ్యుకేషన్ సెంటర్ ను సోనుసూద్ పరిశీలించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉదయ్ రెడ్డి, ఉపాధ్యక్షులు మనోజ్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 73 || శనివారం ఆగస్టు, 1, 2026 ||




# ఎండి ఇస్మాయిల్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

**సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ**

**భువనగిరి టౌన్ జూలై 31 వార్తా వేదిక సూర్య** ప్రతి కార్యకర్త ఎండి ఇస్మాయిల్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని సిపిఎం పట్టణ శాఖ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు శుక్రవారం కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్ అడ్వకేట్ మూడవ వర్ధంతి స్మారక సభ సందర్భంగా సిపిఐ ఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షతన స్మారక సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య హాజరై మాట్లాడుతూ కామ్రేడ్ ఇస్మాయిల్ పేదరికం నుండి వచ్చి ఎస్ఎఫ్ఐ స్టూడెంట్ ఆర్గనైజేషన్ లో ఆకర్షితులై సిపిఎం పార్టీలో పనిచేస్తూ అంచలంచలుగా ఐ లు జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. న్యాయ వృత్తిని ఎంచుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో కోర్టులో నిరుపేదల గాని పార్టీ సంబంధించిన కేసులు గాన్ని వాదించేవాడు. ముఖ్యంగా భువనగిరి పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు పాత్ర నిర్వహించారు. గురువు గా సంగు నరేంద్ర అన్నతో మరియు గద్దె నరసింహ,






సంగు రవీందర్, ఉదయగిరి శ్రీనివాసు తో కలిసి ఉద్యమ ఎదుగుదలకు ముఖ్యపాత్ర వహించారు. నిలబడిందంటే భువనగిరి పట్టణంలో సిపిఎం పార్టీ లాయర్ గా కొత్త బుచ్చిరెడ్డి సలహాలు తీసుకొని ముందుకెళ్లేవారు ఇస్మాయిల్ ను ఆదర్శంగా తీసుకొని నేటి యువత, యువతులు ముందుకెళ్లాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమానికి సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ మాటూరి బాలరాజ్ జల్లెల పెంటయ్య బురుగు కృష్ణారెడ్డి దాసరి పాండు కల్లూరు మల్లేష్ గుండేటి శ్రీనివాస్ చారి పట్టణ సెక్రటేరియట్ సభ్యుడు వనం రాజు ఇస్మాయిల్ కుమారుడు ఎండి నేహాల్ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, చింతల శివ, రాహుల్, లలిత, ప్రజా సంఘాల నాయకులు దయ్యాల నరసింహ, పల్లెర్ల అంజయ్య, జయరాములు, ఈర్ల ముత్యాలు, లౌడియా రాజు, అన్నం పట్ల కృష్ణ, ఏదునూరి మల్లేష్, కొత్త లక్ష్మయ్య, నరాల నరసింహ పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులు మొగ్గు చూపాలి

**తక్కువ నీటితో మెట్ట పంటల సాగు లాభసాటి**

**మండల వ్యవసాయాధికారి మాధవి లత**

**చందేపల్లి రైతు వేదికలో అవగాహన సదస్సు**



**మోటకొండూరు, జులై 31(వార్త వేధిక సూర్య):–** వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలపై రైతులు అవగాహన పెంచుకొని, వాటి సాగు వైపు దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి (ఏఓ) మాధవి లత సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని చందేపల్లి గ్రామ పంచాయతి కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని పొలాలను ఖాళీగా ఉంచకుండా కంది, జొన్న, పెసర, మినుము, మొక్కజొన్న, ప్రొద్దుతిరుగుడు, నువ్వులు, వేరుశనగ వంటి మెట్ట పంటలను సాగు చేయాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలు వేసిన రైతులకు ప్రభుత్వం నుండి రైతు భరోసా కూడా లభిస్తుందని తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను మండల కేంద్రంలో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొట్ల నగేష్, ఉప సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శశి, ఏఈఓ మౌనిక మరియు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# మోత్కూరు పెద్ద చెరువులో చేపల మృతి

**మురుగునీరు చేరడమే కారణమంటున్న పట్టణ వాసులు ..**



**మోత్కూరు, జూలై 31 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువులోచేపలు మృతి చెందుతుండడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. పట్టణంలోని మురుగునీరు నేరుగా చెరువులోకి చేరుతుండటంతో పాటు, ఇటీవల కాలంలో సరైన వర్షాలు లేకపోవడంతో చెరువులో నీరు పూర్తిగా కలుషితమైందని స్థానికులు ఎ పేర్కొంటున్నారు. ఈ కాలుష్యం కారణంగానే చేపలు మృతి చెందుతున్నాయని వారు తెలిపారు. మృతి చెందిన చేపలు చెరువు ఒడ్డుకు కొట్టుకువస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో చెరువు పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గతంలో కూడా చెరువులో మురుగునీరు చేరడం భూగర్భ జలాలు కలుషితం కావడంపై పలు వార్తా కథనాలు వెలువడినా, సంబంధిత అధికారులు శాశ్వత చర్యలు చేపట్టలేదని పట్టణవాసులు విమర్శిస్తున్నారు. ఈ చెరువు మొత్తం మురుగునీటితో నిండిపోవడంతో నీరు పూర్తిగా కలుషితమైందని, దుర్వాసనతో పాటు దోమల వ్యాప్తి కూడా పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చెరువు పరిస్థితి ఇలా ఉండటంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అంటున్నారు. గతంలో మురుగునీటి మళ్లింపు కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించినప్పటికీ, ఆ ప్రణాళికలు అమలుకు నోచుకోకుండా కాగితాలకే పరిమితమయ్యాయని స్థానికులు గుర్తుచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి మురుగునీరు చెరువులోకి చేరకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని,మురుగునీటిని శుద్ధిచేసి, ప్రత్యేక డ్రెయిన్ ద్వారా సమీపంలోని బిక్కేరు వాగులోకి మళ్లించేలా ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# కులవివక్ష చూపిస్తే సహించం



**మోత్కూరు, జూలై 31 ( వార్త వేదిక సూర్య):** కుల వివక్ష చూపిస్తే సహించేది లేదని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు దాసరి తిరుమలేష్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని రాగి బావిలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమేనని కుల వివక్ష చూపకుండా కలిసి మెలిసి ఉండాలన్నారు. గ్రామంలో దళిత కాలనీ లో 40 ఏళ్ల క్రితం నిర్మించుకున్న ఇంటి పైనుండి 5,6 సంవత్సరాల క్రితం దళిత కాలనీలో ఉన్న విద్య సమస్య ను పరిష్కరించడం కోసం ఇంటి పై నుండి విద్యుత్ వైర్లు తీశారని... ఆ వైర్లు ఉండడంవల్ల ఇండ్లు నిర్మించుకోలేని పరిస్థితి ఏర్పడిందని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. ఇంద్ర కుమార్ స్థానిక సర్పంచ్ మెండు శ్రీవాణి చంద్రశేఖర్ రెడ్డి, డి ఈ రమావత్ మంగులాల్, పంచాయతీరాజ్ ఏఈ దేగవత్ శివ, పంచాయతీ కార్యదర్శి గజ్జి చంద్రశేఖర్, జిపిఓ ప్రవీణ్, ఏఎన్ఎం పార్వతి, ఆశ వర్కర్ నవ్య, అంగన్వాడి టీచర్ స్వప్న, వార్డు సభ్యులు వెలుగు యాదిరెడ్డి ,కరుణాకర్, అన్నపూర్ణ ,రాంపాక మల్లేష్ ,బండారు యాదయ్య ,స్వాతి ,అనూష తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు పట్టణాభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రికి వినతి



**మోత్కూరు, జూలై 31 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు పట్టణాభివృద్ధికి నిదులు కేటాయించాలని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భవనా లు,సినిమా ట్రోఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని. కోరారు. శుక్రవారం ఈ మేరకు హైదరాబాద్ లో మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం ఏర్పడి 5 నెలల నెలల దాటిన నిధులు లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వార్డులలో ఎక్కడ పని అక్కడే ఉందని, మోత్కూరు మున్సిపల్ అభివృద్ధికిఅధిక నిధులు కే టాయించి తోడ్పాటు అందించాలని మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు వెంకన్న గుప్తా తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల, మొగుళ్ళ అనురాధ, గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య, బీసు శ్రీకాంత్ గౌడ్, కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట రమణ తదితరులు ఉన్నారు.

# నేతన్న భరోసా, పొదుపు బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలి

**చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు**

**మోత్కూరు, జూలై 31 ( వార్త వేదిక సూర్య):** గత అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రకటించిన నేతన్న భరోసా, పొదుపు పథకాలకు సంబందించిన నిధులను విడుదల చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ఈ నిధులను వెంటనే విధులను విడుదల చేయాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూరు మండలం పాలడుగులో మండల చేనేత కార్మిక సంఘం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేతన్న పొదుపు పథకం ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్నప్పటికి, అమలు చేయటంలో జాప్యం చేస్తుందన్నారు , చేనేతకార్మికులకు వచ్చిన వేతనంలో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం కార్మికులు పొదుపు ఖాతా ఆర్.డి.2 బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నప్పటికి, ప్రభుత్వం జమ చేయవలసిన ఆర్..డి.2 నిధులను ఏడాది కాలంగా బ్యాంకు ఖాతాలల్లో జమచేయకుండా కాలయాపన చేస్తుందని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు నేతన్న భరోసా క్రింద, ప్రతినెల నేత కార్మికునికి నెలకు రూ 2000 అనుబంధ కార్మికునికి 1000 చొప్పున వారి ఖాతాలల్లో జమచేస్తామని ప్రకటించిదన్నారు.,

నేడు ఏడాదికి నాలుగు విడతల్లో అమలు చేస్తామని,నేటి వరకు కేవలం ఒక్క విడత కూడా డబ్బులు నేతకార్మికునికి రూ 4500/లు అనుబంధ కార్మికునికి రూ 1500 లు మాత్రమే కార్మికుల ఖాతాల్లో జమ చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే నేతన్న భరోసా, నేతన్న పొదుపు లకు సంబంధించిన బకాయి నిధులను విడుదలచేసి కార్మికులు ఖాతాలల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ




సమావేశంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్ల నాందేవ్, మండల నాయకులు వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్లాసత్యనారాయణ, చింతకింది సోమరాజు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న పి.ఆర్.సి, డి ఎ లను వెంటనే విడుదల చేయాలి

**యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాచారి డిమాండ్**




**మోత్కూరు, జూలై 31 ( వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న పి.ఆర్.సి., డి. ఏ. వెంటనే విడుదల చేయాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ వెంకటాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్, మండలంలోని వివిధ పాఠశాలల్లో యుటిఎఫ్ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పి ఆర్ సి, 6 డి ఏ లను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల ఉపాధ్యాయులు త్రీవ,నిరాశ, నృహాలతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని అంటూనే రేషనలైజేషన్ పేరిట పాఠశాల మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు దర్శనం వెంకన్న, అన్నారం సత్తయ్య,తిరుపతి, జిల్లా నాయకులు తొర్ర ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు కార్పొరేట్ వైద్యశాలలో అవకాశం కల్పించాలి



**మోత్కూరు, జూలై 31 ( వార్త వేదిక సూర్య) :** రిటైర్డ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే డిజిటల్ హెల్త్ కార్డులు నేరుగా కార్పొరేట్ ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకునే అవకాశం కల్పించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అవిశెట్టి అవిలిమల్లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జూలై హాలో పుట్టిన రిటైర్డ్ ఉద్యోగుల ( పెన్షనర్ల )సామూహిక జన్మదిన వేడుకలను ఆ యూనియన్ మండల అధ్యక్షులు బద్దం యాదిరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కరువు భత్యం బకాయిలను త్వరగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్ ఉద్యోగ సంఘం నాయకులు ఆర్ రాఘవులు,,చేపూరి బిక్షం, తొగిటీ మనోహరాచారి, కలిమెల నర్సయ్య, బుచ్చమ్మ,బయ్యని వెంకటేశ్వర్లు,భాస్కరాచారి వల్లభాయ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**